నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
వరంగల్
సోమవారం | మే 27, 2024 | www.navatelangana.com


# తీన్మార్ మల్లన్నకే పట్టభద్రులు పట్టం కట్టాలి



**నవతెలంగాణ-పర్వతగిరి**

వరంగల్, ఖమ్మం, నల్గొండ ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తీన్మార్ మల్లన్నకే పట్టభద్రులు పట్టం కట్టాలని ఎస్సీ సెల్ వరంగల్ జిల్లా అధ్యక్షుడు నరుకుడు వెంకటయ్య విజ్ఞప్తి చేశారు. వర్ధన్నపేట మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఎస్సీ విభాగం సమావేశం ఆదివారం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ మల్లన్న యూట్యూబ్ చానల్ వేదికగా ప్రజల అభిమానం గెలుచుకున్న వ్యక్తి అని, గత కేసీఆర్ ప్రభుత్వం చేస్తున్న అన్యాయాలను, అక్రమాలను ప్రశ్నించినందుకు జైల్లో వేసిందన్నారు. పేదల కష్టాల కోసం పోరాడే వ్యక్తిత్వం, జర్నలిస్టుల కు,కష్టాలు వస్తె వారిని చూసి సమస్య తనదైనట్టుగా స్పందించడం ఆయన నైజం అని అన్నారు.తీన్మార్ మల్లన్నను గెలిపిస్తే ప్రభుత్వానికి,ప్రజలకు ఒక్క వారధిలా పని చేస్తూ సమస్యలు తీర్చే దిశగా ప్రభుత్వానికి చెబుతూ మనకు సేవ చేస్తూ ముందుకు సాగుతారన్నారు. కార్యవర్గ సమావేశంలో మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు మల్లె పాక సమ్మయ్య, వర్ధన్నపేట నియోజక వర్గ ప్రధాన కార్యదర్శి జనగాం చంద్రమౌళి,వర్ధన్నపేట టౌన్ ఎస్సీ సెల్ అధ్యక్షుడు చెరుపెల్లి బాబు, సునావత్ నిమ్మాలు పాల్గొన్నారు.

తీన్మార్ మల్లన్నకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అత్యధిక మెజారిటీ తో గెలిపించేందుకు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు కషి చేయాలని పర్వతగిరి మండల సోషల్ మీడియా నాయకుడు కట్టా శ్రీనివాస్ పట్టభద్రులను కోరారు.మండల కేంద్రంలో ఆదివారం ఆయన మీడియాతో మాట్లాడారు.



## నిబంధనలు ఉల్లగిస్తే చర్యలు తప్పవు : ఏసీపీ

**నవతెలంగాణ-పర్వతగిరి**

వరంగల్-నల్గొండ-ఖమ్మం ఎమ్మెల్సీ ఉపఎన్నిక సందర్భంగా వర్ధన్నపేట పట్టణం పరిధిలో 144 సెక్షన్ అమలులో ఉందని, ఎవరైన నిబంధనలు ఉల్లంఘిస్తే చట్ట ప్రకారం చర్యలు తప్పవని ఏసీపీ నరసయ్య హెచ్చరించారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాన్ని ఆదివారం సందర్శించి, పోలింగ్ సిబ్బందికి పలు సూచనలు పలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్సీ ఎన్నిక ప్రశాంతంగా నిర్వహించేందుకు ప్రజలు సహకరించాలన్నారు. వీరి వెంట ఎస్సై ప్రవీణ్ కుమార్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



## ఎమ్మెల్సీ ఎన్నికలకు ఏర్పాట్లు పూర్తి

**నవతెలంగాణ-నెక్కొండ**

నెక్కొండ మండలంలోని పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్‌కు ఏర్పాట్లు చేసినట్టు నెక్కొండ అసిస్టెంట్ ఎలక్షన్ రిటర్నింగ్ (ఏఈఆర్వో) అధికారి తహసిల్దార్ రాజ్‌కుమార్, సెక్టార్ అధికారి, ఎంపీడీవో ప్రవీణ్‌కుమార్‌లు తెలిపారు. నెక్కొండలోని ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన రెండు పోలింగ్ కేంద్రాలలో 2146 మంది పట్టబద్రులు ఓటు హక్కును వినియోగించుకోనున్నట్లు చెప్పారు. ఎమ్మెల్సీ ఎన్నికల కోసం ఏర్పాటుచేసిన రెండు పోలింగ్ కేంద్రాలలో పది మంది పోలింగ్ సిబ్బందితో పాటు పోలింగ్ సామాగ్రిని పోలింగ్ కేంద్రాలకు చేరుకున్నాయి.ఎన్నిక పోలింగ్‌కు బందోబస్తు ఏర్పాటు చేసినట్లు ఎస్సై మహేందర్ తెలిపారు.




## పోలింగ్ భద్రత ఏర్పాట్ల పరిశీలన

**నవతెలంగాణ-పర్వతగిరి**

ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా మండల కేంద్రంలోని స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ భద్రత ఏర్పాట్ల ను ఈస్ట్ జోన్ డీసీపీ రవీందర్ పరిశీలించారు.ఈ క్రమంలో ఆయన సిబ్బందికి పలు సూచనలు చేశారు. పోలింగ్ కేంద్రం ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా ఉండేందుకు 144 సెక్షన్ అమలు లో వున్నట్లు తెలిపారు.నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు తప్పవని చెప్పారు.ఆయనతో పాటు ఎస్సై జి.వెంకన్న, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



## తోటి ఆటో డ్రైవర్ల కుటుంబాలకు ఆర్థికసాయం

**నవతెలంగాణ-చెన్నారావుపేట**

మండలంలోని కాకతీయ ఆటో యూనియన్ కార్మికులు ఆదివారం తమ ఔద్ధర్యాన్ని చాటి చెప్పారు. తమతో ఆటో నడుపుతూ జీవనం కొనసాగించిన కార్మికులు దొడ్డి శోభన్, ఎదురబోయిన వీరమల్లు ఇటీవల వివిధ కారణాలతో మతి చెందారు. తోటి కార్మికుల కుటుంబాలకు అండగా నిలిచారు. వివిధ సామాజిక మధ్య మాల ద్వారా రూ.40వేలు సేకరించారు. ఒక్క కుటుంబానికి రూ.30వేలు, మరో కుటుంబానికి రూ.10వేల చొప్పున రెండు బాధిత కుటుంబాలకు ఆటో యూనియన్ అధ్యక్షుడు గుర్రపు భిక్షపతి, గౌరవ అధ్యక్షుడు బండారి సత్యం ఆధ్వర్యంలో నగదు అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ భవిష్యత్తులో ఆ కుటుంబాలకు అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆటో యూనియన్ కార్మికులు నాంపల్లి సంపత్, జంగిలి సదయ్య, ఎండి భాష, సుంకరి రాంప్రసాద్, బిక్షపతి, కందిక శేఖర్ పాల్గొన్నారు.



## బాధిత కుటుంబానికి ఆర్థికసాయం

**నవతెలంగాణ-గీసుకొండ**

గీసుకొండ మండల కేంద్రం చెందిన కొద్దిరోజుల క్రితం కిడ్నీ సంబంధిత అనారోగ్యంతో బాధపడుతూ చిన్నగారి రాజు మత్యు వాతపడ్డారు. రాజు కుటుంబానికి తన మిత్రులు 2004 -05 పదవ తరగతి బ్యాచ్ చేయూతనిస్తూ రూ.40 వేలు ఆర్థిక సాయం అందజేశారు. మున్ముందు ఎలాంటి ఆపద వచ్చిన ఆదుకుంటామని ఆ మిత్రబందం రాజు కుటుంబానికి హామీ ఇచ్చారు. మిత్రులు చేసిన సహాయాన్ని చూసి గ్రామస్థులు హర్షన్ని వ్యక్తం చేశారు. కార్యక్రమంలో వీరగోని దేవేందర్, పేర్ల శ్రవణ్, ఆకుల రుద్ర ప్రసాద్, తాటికొండ శివకుమార్, కందుకూరి కిరణ్, కంబాల సాంబరాజు, తోట పరశురాములు, తోట అనిల్, కోటరాజు, మేకల ప్రవీణ్ పాల్గొన్నారు.

# నేడు పట్టభద్రుల ఎన్నికలు

## తగ్గిన ఓటర్లు ...3,025 మందితో బందోబస్తు

**నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి**

**వరంగల్, నల్గొండ, ఖమ్మం పట్టభద్రుల నియోజకవర్గంలో సోమవారం పోలింగ్ జరుగనుంది. ఇందుకు అధికార యంత్రాంగం అన్ని ఏర్పాట్లు చేసింది. సోమవారం ఉదయం 8.00 గంటల నుండి సాయంత్రం 4.00 గంటల వరకు పోలింగ్ జరుగనుంది. బరిలో 52 మంది అభ్యర్థులున్నారు. ఇందులో ప్రధానంగా కాంగ్రెస్, బిఆర్ఎస్ మధ్యనే పోటీ జరుగనుందని రాజకీయ పరిశీలకులు చెబుతున్నారు. బిజెపి అభ్యర్థి రంగంలో వున్నా నియోజకవర్గంలో ద్విముఖ పోటీనే జరుగనుందని అంచనా వేస్తున్నారు. ఈ నియోజకవర్గంలో 4.63 లక్షల మంది పట్టభద్రులు ఓటర్లుగా నమోదు చేసుకున్నారు. గత ఎన్నికలతో పోల్చితే ఈసారి 41 వేల మంది పట్టభద్రులు తమ ఓటు హక్కును నమోదు చేసుకోలేదు. పట్టభద్రులు తమ ఓటు హక్కును నమోదు చేసుకునేలా చేయడంలో ఎన్నికల సంఘం, అధికార యంత్రాంగం విఫలమైంది. 605 పోలింగ్ కేంద్రాలున్నాయి. 3,025 మంది పోలీసు అధికారులు, సిబ్బంది ఎన్నికలను ప్రశాంతంగా నిర్వహించడానికి బందోబస్తు నిర్వహించనున్నారు.**

వరంగల్, నల్గొండ, ఖమ్మం పట్టబద్రుల నియోజకవర్గంలో మొత్తంగా 4.63 లక్షల మంది ఓటర్లుండగా, ఇందులో పురుషులు 2 లక్షల 88 వేల 189 మంది, 1 లక్షా 765 వేల 645 మంది మహిళలున్నారు. ఉమ్మడి వరంగల్, నల్గొండ, ఖమ్మం జిల్లాల పట్టభద్రులు ఓటర్లుగా నమోదు చేసుకున్నారు. ఉమ్మడి వరంగల్‌లో వరంగల్, హన్మకొండ, జనగామ, ములుగు, భూపాలపల్లి, మహబూబాబాద్, సిద్దిపేట జిల్లాలుండగా, ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం, ఉమ్మడి నల్గొండ జిల్లాలో నల్గొండ, యాదాద్రి భువనగిరి, సూర్యాపేట జిల్లాలున్నాయి. ఉమ్మడి వరంగల్ జిల్లాలో 1 లక్షా 68 వేల 733 మంది పట్టభద్రులు ఓటు హక్కును నమోదు చేసుకున్నారు.

**తగ్గిన ఓటర్లు**

వరంగల్, నల్గొండ, ఖమ్మం పట్టభద్రుల నియోజకవర్గంలో 2021లో జరిగిన ఎన్నికల్లో 5 లక్షల 5 వేల 565 మంది ఓటర్లుండగా, ఈ ఉప ఎన్నికల సందర్భంగా కేవలం 4 లక్షల 63 వేల 893 మంది ఓటర్లు మాత్రమే వున్నారు.



41 వేల 672 మంది ఓటర్లు ఈసారి తగ్గారు. ఎన్నికల సంఘం, అధికార యంత్రాంగం స్వీప్ కార్యక్రమాలు నిర్వహించామని చెబుతున్నా, క్షేత్రస్థాయిలో సత్ఫలితాలు అందలేదనడానికి ఓటర్ల సంఖ్య తగ్గడమే నిదర్శనం. పట్టభద్రుల్లో చైతన్య లేదనడానికి సైతం ఈ గణాంకాలే నిదర్శనంగా నిలుస్తున్నాయి. ఉన్నత విద్యావంతులే తమ ఓటు హక్కును నమోదు చేసుకోవడానికి ముందుకు రాకపోవడం ప్రజాస్వామ్యానికి ప్రమాదమేనని రాజకీయ పరిశీలకులు వ్యాఖ్యానిస్తున్నారు.

**బరిలో 52 మంది అభ్యర్థులు**

ఈ పట్టభద్రుల నియోజకవర్గంలో 2021లో జరిగిన ఎన్నికల్లో బిఆర్ఎస్ అభ్యర్థిగా పోటీ చేసిన పల్లా రాజేశ్వర్‌రెడ్డి విజయం సాధించి ఎమ్మెల్సీ అయ్యారు. డిసెంబర్‌లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో జనగామ నియోజకవర్గం నుండి పల్లా రాజేశ్వర్‌రెడ్డి బిఆర్ఎస్ అభ్యర్థిగా పోటీ చేసి ఎమ్మెల్యేగా విజయం సాధించారు. దీంతో ఆయన తన ఎమ్మెల్సీ పదవికి రాజీనామా చేయడంతో ఇప్పుడు పట్టభద్రుల నియోజకవర్గంలో ఉప ఎన్నిక జరుగుతుంది. గత ఎన్నికల్లో 'పల్లా'కు ఇండిపెండెంట్‌గా పోటీ చేసిన తీన్మార్ మల్లన్నతోపాటు టిజెఎస్ అధ్యక్షులు ప్రొఫెసర్ కోదండరామ్ గట్టి పోటీనిచ్చారు. గత రెండు ఎన్నికల్లోనూ తీన్మార్ మల్లన్న ఇండిపెండెంట్‌గా పోటీ చేసి నియోజకవర్గంలో గట్టి పోటీనివ్వడమే కాకుండా పూర్తిస్థాయి పరిచయాలను పెంచుకున్నారు. ఈ క్రమంలో తాజా ఉప ఎన్నికలో ఈ నియోజకవర్గం నుండి 52 మంది అభ్యర్థులు పోటీ చేస్తున్నారు.

**ద్విముఖ పోటీనే..**

పట్టభద్రుల నియోజకవర్గంలో జరుగుతున్న ఉప ఎన్నికలో ప్రధాన పోటీ కాంగ్రెస్, బిఆర్ఎస్ మధ్యనే వుండనుందని ప్రచారం జరుగుతుంది. కాంగ్రెస్ అభ్యర్థిగా గత రెండు ఎన్నికల్లో గట్టిపోటీనిచ్చినా తీన్మార్ మల్లన్న, బిఆర్ఎస్ నుండి ఇటీవల బిజెపి నుండి బిఆర్ఎస్‌లో చేరిన ఏనుగుల రాకేష్‌రెడ్డి, బిజెపి నుండి ఆ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుజ్జుల ప్రేమేందర్‌రెడ్డి వున్నారు. వీరే కాకుండా అనేక మంది ఇండిపెండెంట్లుగా బరిలో నిలిచారు.

గతంలో ఈ నియోజకవర్గంలో రెండుసార్లు గట్టిపోటీనిచ్చి ఓడిపోయిన తీన్మార్ మల్లన్న ప్రశ్నించే గొంతుక నినాదంతో ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఉమ్మడి వరంగల్, నల్గొండ, ఖమ్మం జిల్లాల్లో మెజార్టీ ఎమ్మెల్యేలు కాంగ్రెస్ పార్టీకి చెందిన వారు కావడం 'తీన్మార్'కు బలంగా పరిణమించింది. బిఆర్ఎస్ అభ్యర్థి రాకేష్‌రెడ్డి అసెంబ్లీ ఎన్నికల్లో బిజెపి టికెట్ కేటాయించకపోవడంతో ఆ పార్టీకి రాజీనామా చేసి బిఆర్ఎస్‌లో చేరారు. బిజెపి నుండి చేరిన నేత రాకేష్‌రెడ్డికి పార్టీ టికెట్ ఇవ్వడం పట్ల ఆ పార్టీలోని సీనియర్లు, ఆశావహులు తీవ్ర అసంతృప్తితో వున్నారు. బిజెపి అభ్యర్థి గుజ్జుల ప్రేమేందర్‌రెడ్డి గతంలోనూ ఈ నియోజకవర్గం నుండి పోటీ చేసి ఓడిపోయారు. బిజెపి కేవలం నరేంద్ర మోదీ పేరిట మాత్రమే ప్రచారం నిర్వహించారు. ఈ నియోజకవర్గంలో పార్టీకి బలమైన నిర్మాణం లేకపోవడంతో పెద్దగా పోటీనిచ్చే అవకాశాలు లేవని ప్రచారం జరుగుతుంది. ఏదేమైనా సోమవారం జరుగనున్న పోలింగ్‌పై సర్వత్రా ఉత్కంఠ నెలకొంది.

| జిల్లా | పురుషులు | మహిళలు | మొత్తం |
|---|---|---|---|
| వరంగల్ | 27,038 | 16,774 | 43,812 |
| హన్మకొండ | 25,739 | 17,990 | 43,729 |
| జనగామ | 14,915 | 8,503 | 23,418 |
| మహబూబాబాద్ | 22,948 | 11,985 | 34,933 |
| ములుగు | 6,587 | 3,719 | 10,306 |
| భూపాలపల్లి | 8,000 | 4,535 | 12,535 |
| **మొత్తం** | **1,05,227** | **63,506** | **,68,733** |

## పోలింగ్ విధులను బాధ్యాతాయుతంగా నిర్వహించాలి

**జిల్లా కలెక్టర్, ఎన్నికల అధికారి ప్రావీణ్య**

**నవతెలంగాణ-వరంగల్**




వరంగల్-ఖమ్మం-నల్గొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నికల పోలింగ్ విధులను సిబ్బంది బాధ్య తాయుతంగా నిర్వహించాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పి. ప్రావీణ్య అధికారులను ఆదేశించారు. ఆదివారం వరంగల్ జిల్లా కలెక్టరేట్ కార్యాలయం ఆవరణలో వరంగల్-ఖమ్మం-నల్గొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నికల పోలింగ్ సామాగ్రి పంపిణీ కోసం ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూషన్, రిసెప్షన్ సెంటర్ ను జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పి. ప్రావీణ్య అదనపు కలెక్టర్ జి. సంధ్యారాణి, డిఆర్ఓ శ్రీనివాస్‌లతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఏపీవో, పిఓ, ఓపిఓ, మైక్రో అబ్జర్వర్లు, సెక్టోరల్, జోనల్ అధికారులు పోలింగ్‌లో ఎలాంటి తప్పులు జరగకుండా జాగ్రత్తగా విధులు నిర్వర్తించాలని సూచించారు. జిల్లా కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూషన్, రిసెప్షన్ సెంటర్ వద్ద ఎనిమిది కౌంటర్లను ఏర్పాటు చేసి 59 పోలింగ్ కేంద్రాలకు సంబంధించిన పోలింగ్ సామాగ్రి 11రూట్స్ ద్వారా 22లోకేషన్లలో పోలింగ్ కేంద్రాలకు పోలింగ్ సామాగ్రిని తరలించినట్టు తెలిపారు. ఎన్నికలలో జిల్లాలో 71 మంది పీవోలు , 71 మంది ఏపీవోలు, 142 మంది ఓపీవోలు, 71 మంది మైక్రో అబ్జర్వర్లు , 11 మంది సెక్టోరల్ అధికా రులు విధులు నిర్వర్తిస్తున్నారని పేర్కొన్నారు. డిస్ట్రిబ్యూషన్ కేంద్రంలో పోలింగ్ సిబ్బందికి పోలింగ్ సామాగ్రి పంపిణీ చేశామని, మెటీరియల్ పరిశీలించుకున్న సిబ్బంది పోలింగ్ కేంద్రాలకు తరలి వెళ్లినట్లు చెప్పారు. 52 మంది అభ్యర్థులు బరిలో ఉన్నారని, పేపర్ బ్యాలెట్ ఓటింగ్ విధానం అర్థమయ్యే రీతి లో ఓటర్లకు తెలియపరచాలని పేర్కొన్నారు. ఒకరికి ఇచ్చిన ప్రాధాన్యత ఓటు నంబర్ తిరిగి అదే నంబర్ ఇతరులకు ఇవ్వకూడదని, అలా ఇస్తే ఆ ఓటు చెల్లుబాటు కాదని తెలిపారు. ప్రతి పోలింగ్ కేంద్రంలో వెబ్ కాస్టింగ్, సిసి కెమెరాలు ద్వారా ఓటింగ్ ప్రక్రియను ప్రత్యక్షంగా పర్యవేక్షణ చేయనున్నట్లు ఆమె తెలిపారు.ప్రతి పోలింగ్ కేంద్రంలో వీల్‌చైర్లు అందుబాటులో ఉంచామని అన్నారు. వద్ధులు, దివ్యాంగులు, గర్భిణిలు క్యూలైన్లో వేచి యుండ కుండా తక్షణమే ఓటు హక్కు వినియోగించుకునే విధంగా అవకాశం కల్పించాలని అన్నారు. పోలింగ్ ప్రక్రియ. ముగిసిన తదుపరి మెటీరియల్ జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన రిసెప్షన్ కేంద్రంలో చెక్ లిస్ట్ ప్రకారం అందచేయాలని కలెక్టర్ పేర్కొన్నారు. ఫారం 16, పిఓ డైరీ ప క్కా గా వ్రాయాలని తెలిపారు. ప్రతి రెండు గంటల కు పోలింగ్ శాతం నమోదుపై సెక్టోరియల్ అది .కారులు నివేదించాలని ఆదేశించారు. సోమవారం ఉదయం 8గంటలకు పోలింగ్ ప్రక్రియ ప్రారంభించాలని, ఆదివారం రాత్రికి పోలింగ్ కంపార్ట్మెంట్ ఏర్పాటు చేయాలని అన్నారు. ఉదయం 7 గంట లకు ఏజంట్లు సమక్షంలో బ్యాలెట్ బాక్స్ పరిశీలించాలని, తదుపరి సీల్ వేసి పోలింగ్ ప్రారంభించాలని ఆమె స్పష్టం చేశారు. ఓటు హక్కు వినియోగం రహస్య పద్దతిలో జరుగుతుందని, బహిర్గతం చేయడం నిషేదమని తెలిపారు. పోలింగ్ కేంద్రా ల్లోకి సెల్ ఫోన్లు, ఎలక్ట్రానిక్ పరికరాలు, మారణా యుధాలు, నీళ్ల బాటిల్స్ నిషేదమని తెలిపారు. ఓటు హక్కు విని యోగంలో బాలెట్ ఫోటోలు తీ యడం నేరమని కలెక్టర్ తెలిపారు. ఓటర్లు పిఓ ఇచ్చిన వాయిలెట్ కలర్ పెన్‌తో మాత్రమే నంబ ర్లు వేయాలని ఆమె సూచించారు. కార్యక్రమం లో జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి బాలకష్ణ, జెడ్పి సీఈఓ రామి రెడ్డి, కలెక్టరేట్ పరిపాలన అ ధికారి శ్రీకాంత్, కలెక్టరేట్ తాహసిల్దార్లు విశ్వ నారా యణ, రమేష్, మంజుల, తహసిల్దార్లు ఇక్బాల్, విజయ సాగర్, రియజోద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రియుడి ఇంటి ముందు యువతి ఆందోళన

**మద్దతు తెలిపిన మహిళా సంఘాలు**

**నవ తెలంగాణ-చెన్నారావుపేట**



ఎనిమిదేండ్లుగా ప్రేమించి పెళ్లి చేసుకోమంటే దాట వేస్తున్నాడని ఆరోపిస్తూ ఓ యువతి ఆదివారం ప్రియుడు ఇంటి ముందు బైటాయించి ఆందోళనకు దిగింది. వివరాల్లోకి వెళ్తే.. చెన్నారావుపేట మండల కేంద్రానికి చెందిన రుచిత(23) అదే గ్రామానికి చెందిన మజ్జిగ అన్వేష్ అనే వ్యక్తిని ప్రేమించింది. కానీ కొద్దీ నెలల నుండి అన్వేష్ ప్రవర్తనలో మార్పు వచ్చిందని ఇంకో అమ్మాయి మోజులో పడి నిర్లక్ష్యం చేస్తూ పెళ్లి చేసుకోమంటే రేపుమాపు అంటూ దాటవేస్తూ తప్పించుకుంటున్నాడని బాధితురాలు వాపోయింది. చిన్నప్పుడే తండ్రిని కోల్పోయానని తల్లి సోదరితో కలిసి ఉంటున్నానని,తీరా వివాహం విషయం తీస్తే మాటలు మారుస్తూ మొహం చాటేస్తున్నాడని అన్నారు. పెద్ద మనుషుల సమక్షంలో మాట్లాడతానని ఆదివారం వచ్చి తిరిగి మూడు నెలల సమయం కావాలంటూ అదే దాటవేత ధోరణిలో చెబుతున్నాడని,ఇంకో అమ్మాయి మోజులో పడడంతో నా బతుకు ఆగమయిందని ప్రియుడు అన్వేష్‌తోనే పెళ్లి చేయాలని కోరుతూ ఆదివారం మధ్యాహ్నం నుండి ప్రియుడు ఇంటి ముందే అమ్మాయి బైఠాయించింది. తండ్రి లేని నాకు న్యాయం చేయాలని అతనితోనే పెళ్లి జరిపించాలని వివాహం చేసే ఇక్కడి నుండి కదిలే ప్రసక్తే లేదని అమ్మాయి రోదిస్తూ చెబుతుంది. ఇట్టి విషయం తెలుసుకున్న మహిళలు ధర్నా చేస్తున్న అమ్మాయికి మద్దతు తెలిపారు. అమ్మా యిని మోసం చేయడం సరైన పద్ధతి కాదని పెళ్లి చేసుకునే వరకు అమ్మాయి బాధ్యత మీదేనని అబ్బాయి తల్లి దండ్రు లతో మహిళలు వాదించారు. అమ్మాయికి పూర్తిగా న్యాయం జరిగే వం కు అండగా ఉంటామని అన్నారు.



## ఎమ్మెల్సీ పోలింగ్‌కు సర్వం సిద్ధం..

**తాడ్వాయి తహసీల్దార్ తోట రవీందర్**

**నవతెలంగాణ -తాడ్వాయి**

ఖమ్మం నల్గొండ వరంగల్ జిల్లాల పట్టబద్ధలో ఎమ్మెల్సీ ఉప్పు ఎన్నికల పోలింగ్కు సర్వం సిద్ధమైంది. సోమవారం ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం నాలుగు గంటల వరకు పోలింగ్ జరగనుంది. ఈ నేపథ్యంలో ఆదివారం సాయంత్రానికే స్థానిక తహసిల్దార్ తోట రవీందర్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని ప్రభుత్వ గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాల లో ఎన్నికల పోలింగ్ కేంద్రాన్ని ఏర్పాటు చేసి ఎన్నికలకు సంబంధించిన సామాగ్రిని దింపారు. కూలింగ్ నేడు ఉదయం 8 గంటల నుండి సాయంత్రం నాలుగు గంటల వరకు పోలింగ్ జరగనుంది. పోలింగ్ సంబంధించిన అధికారులు సిబ్బంది చేరుకున్నారు. తాసిల్దార్ అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేశారు. పట్టభద్రులు ఓటు సద్విని చేసుకోవాలని తాసిల్దార్ తోట రవీందర్ సూచించారు.



# సన్న ధాన్యానికే సిరి!

**ఇటు బోనస్...అటు మార్కెట్‌లో డిమాండ్**

**ఖరీఫ్ సీజన్‌లో పెరుగుతున్న సాగు విస్తీర్ణం**

**నవతెలంగాణ-మల్హర్‌రావు**



సన్నరకం వరి ధాన్యానికి ప్రభుత్వం మద్దతు ధర కంటే అదనంగా రూ.500 బోనస్ ప్రకటించడం బహిరంగ మార్కెట్ లోనూ డిమాండ్ ఉండటంతో రైతాంగం సన్నరకం వరి పంట సాగుతుండగా ఈఏడాది సాగు విస్తీర్ణం మరింతగా పెరిగే అవకాశం ఉంది.వానాకాలంలో భారీ వర్షాలు కురిస్తే జలాశయాలు నిండుతాయి.గత కొంత కాలంగా ఆలస్యంగా కురుస్తున్న వర్షాల వల్ల ఆగస్టు నెలలో నాట్లు వేస్తుండడంతో దిగుబడిపై ప్రభావం పడుతోంది. రుతుపవనాల రాకతో సమృద్ధిగా వర్షాలు కురిస్తే సన్నరకం వరి దిగుబడి వచ్చే అవకాశం ఉంటుంది. ఎన్నికల హామీ మేరకు రాష్ట్ర ప్రభుత్వం ఈ ఖరీఫ్ సీజన్ నుంచి సన్న ధాన్యానికి క్వింటాలు కు రూ.500 బోనస్ ఇచ్చేందుకు మంత్రివర్గ సమావేశంలో ఇటీవల నిర్ణయించిన విషయం తెలిసిందే.

**ప్రభుత్వ ప్రోత్సాహం...**

రాష్ట్ర అవసరాలకు సరిపడా సన్న బియ్యం కోసం స్థానిక రైతుల నుంచి ధాన్యం సేకరణకు ఈ నిర్ణయం తీసుకున్నట్లుగా తెలుస్తోంది.తెల్లరేషన్ కార్డుదారులతో పాటు, వసతి గహాలు, మధ్యాహ్న భోజనానికి సన్నబియ్యం పంపిణీ చేయాలని నిర్ణయించింది. డిమాండ్ తగ్గ సన్నబియ్యం అందుబాటులో లేకపోవడంతో ఇతర రాష్ట్రాల నుంచి కొనుగోలు చేయాల్సిన పరిస్థితి ఏర్పడింది. దీన్ని అధిగమించేందుకు స్థానిక రైతులకు ప్రోత్సహించి సన్నరకం సాగు పెంచాలని నిర్ణయించింది.


**బోనస్‌తో పాటు మార్కెట్ లో డిమాండ్**

ప్రభుత్వం సన్నరకం సాగు చేసే రైతులకు బోనస్ ప్రకటచింది. గతేడాది మార్కెట్‌లో సన్నరకం వడ్లు క్వింటాలు రూ.2,100 నుంచి రూ.2,300 ధరతో వ్యాపారులు కొనుగోలు చేశారు. ప్రస్తుతం ప్రభుత్వ మద్దతు ధర ఏ గ్రేడ్ రకానికి క్వింటాలు రూ.2.300 కొనుగోలు చేస్తోంది.వచ్చే నెలలో పంట ఉత్పత్తులకు ప్రభుత్వ ధర నిర్ణయించే అవకాశం ఉంది.మద్దతు ధరతోపాటు బోనస్ ప్రకటించడం వ్యాపారులు సైతం సన్నరకం వడ్ల కొనుగోలుకె మొగ్గు చూపుతుండటంతో సాగు విస్తీర్ణం పెరిగే అవకాశం ఉంది.

**సాగు వ్యయం ఎక్కువ**

దొడ్డు రకం వరి పంట దిగుబడితో పోల్చుకుంటే సన్నరకం పంటకు నీటి తడులు, ఎరువులు, దిగుబడి సమయం, చీడపీడల వ్యాప్తి, పెట్టుబడులు ఎక్కువగానే ఉంటుంది. మరోవైపు ధాన్యం దిగుబడి ఎక్కువగానే వస్తుంది.సాధారణంగా దొడ్డు రకాలతో పోలిస్తే వరి సన్నాలకు దిగుబడులు తక్కువే.దొడ్డు రకాలు ఏకారానికి 35 బస్తాల నుంచి 45 బస్తాలు వస్తే అదే సన్నారకాలు సగటున 30 బస్తాల నుంచి 35 బస్తాలు మాత్రమే మూడు నుంచి నాలుగు క్వింటాళ్ళు తక్కువగా దిగుబడి వస్తుంది.ఇది కూడా నీటి తడులు లభ్యత, వాతావరణ పరిస్థితులు అనుకూలిస్తేనే.ధరతో పోలిస్తే సన్న రకాలకు క్వింటాలుకు రూ.600 నుంచి రూ.800 వరకు అధికంగా లభిస్తోంది.యసంగిలో డొద్దురకం ధాన్యం ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలకు తీసుకెళ్ళి రోజుల తరబడి నిరీక్షించాల్సి వస్తుంది.దొడ్డు ధాన్యం కామన్ రకం ప్రభుత్వమద్దతు ధర క్వింటాలుకు రూ.2.183 చెల్లిస్తున్నారు. అదే సన్నరకం ధాన్యం వ్యాపారులకు రూ.2,400 నుంచి రూ.2,600 ధరతో విక్రయిస్తున్నారు.

**దొడ్డువడ్లకూ బోనస్ ఇవ్వాలి : అక్కల బాపు యాదవ్ (రైతు సంఘం నాయకుడు)**



సన్నారకానికి కాకుండా దొడ్డు వడ్లకు కూడా బోనస్ ఇవ్వాలి.సన్నాలపై ఆధారపడి సాగు చేసుకుంటున్నా రైతులకు.వర్షం పడితే పంట ఎల్లినట్లు లేకుంటే లేదు.ఒక ఏడాది వర్షాలు ఉంటే మరో ఏడాది వర్షాలు పడతలేవు. ఎప్పుడూ వర్షాలు ఉంటాయో..ఎప్పుడూ ఉండవో తెలుస్తాలేదు. చెరువులు,వాగులు లేని ప్రదేశంలో బోర్లు పడటం లేదు వర్షాలపై ఆధారపడి వేసే దొడ్డు వడ్లను పండించే వారికి బోనస్ ఇవ్వాలి.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
హనుమకొండ
సోమవారం | మే 27, 2024 | www.navatelangana.com


# ఘనంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం

**నవతెలంగాణ-హసన్‌పర్తి**

వర్ధన్నపేట మండలంలోని నల్లబెల్లి జెడ్పీఎస్ఎస్ పాఠశాలకు చెందిన 1980-81 పదో తరరగతి పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం పాఠశాల ఆవరణలో ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా విద్య, ఉద్యోగం, ఉపాధి, వివాహం ఇతర కారణాలతో ఎక్కడెక్కడే స్థిరపడిన పూర్వ విద్యార్థులు పాఠశాల ఆవరణలో కలుసుకొని తమ అపూర్వ జ్ఞాపకాలను నెమరువేసుకుంటూ సంతోషంగా గడిపారు. నాలుగు దశాబ్దాల జీవన పోరాటంలో తమ అనుభవాలను ఒకరికొకరు పంచుకొని ఊరట చెందారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు బి.విజయభాస్కర్, వెంకటస్వామి, ప్రకాష్, యాదగిరిరావు, నాగరాజు, సమ్మయ్య, అన్వర్, సత్తయ్య సంపత్‌రావు, రమేష్, సరస్వతి, పార్వతి, నప్పిన్న, లక్ష్మీ రేణుక, శోభారాణి, వినోద తదితరులు పాల్గొన్నారు.





## ఎమ్మెల్సీ పోలింగ్‌కు సర్వం సిద్ధం

**పోలింగ్ కేంద్రాలకు చేరుకున్న బ్యాలెట్ బాక్సులు, సామగ్రి**

**నవతెలంగాణ-ఆత్మకూరు**

వరంగల్, ఖమ్మం, నల్గొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికకు సంబంధించి మండల ఎన్నికల యంత్రాంగం రూట్ ఆఫీసర్ సెక్టోరియల్ అధికారి, (ఎమ్మార్వో) జగన్మోహన్‌రెడ్డి ఆధ్వర్యంలో అన్ని ఏర్పాట్లు పూర్తి చేసింది. నేడు ఉదయం 8గంటల నుంచి సాయంత్రం 4గంటల వరకు పోలింగ్ జరుగనుంది. పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటింగ్‌కు మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 2పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. బ్యాలెట్ పేపర్ విధానంలో ఎమ్మెల్సీ ఎన్నిక జరుగనుంది. ఒక్కో పోలింగ్ కేంద్రంలో ఒక్కో బ్యాలెట్ బాక్సును చేరవేశారు. ఆదివారం సాయంత్రమే ఆయా పోలింగ్ కేంద్రాలకు నియమించిన సిబ్బందితో పాటు బ్యాలెట్ బాక్సులు, పోలింగ్ సామగ్రి చేరుకున్నాయి. పోలింగ్ కేంద్రాల్లో అవసరమైన తాగునీరు, లైటింగ్, ఫ్యాన్లు, ఫర్నిచర్, మరుగుదొడ్లు, భోజన సదుపాయాలను కల్పించినట్లు. మండల సెక్టోరియల్ అధికారి జగన్ మోహన్ రెడ్డి తెలిపారు.

**శాయంపేట :** వరంగల్-ఖమ్మం-నల్గొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల కోసం ఏర్పాట్లు పూర్తి చేసినట్లు తహసిల్దార్ సుభాషిని తెలిపారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ బాలుర పాఠశాలలో ఎమ్మెల్సీ ఎన్నికల కోసం రెండు పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశామని, 1928 మంది ఓటర్స్ ఓటు హక్కు వినియోగించుకోనున్నట్లు తెలిపారు. పంచాయతీ కార్యదర్శి మడికొండ రత్నాకర్ పోలింగ్ కేంద్రం వద్ద విద్యుత్ దీపాలు, త్రాగునీటి వసతి సమకూర్చారు. పోలింగ్ సిబ్బంది పోలింగ్ కేంద్రానికి చేరుకోగా స్నాక్స్, టీలు, మజ్జిగ, భోజనం సమకూర్చినట్లు తెలిపారు.



## ఘనంగా నేషనల్ పైలెట్ డే

**నవతెలంగాణ-సుబేదారి**

నేషనల్ పైలెట్ డే వేడుకలను 108సిబ్బంది ఆదివారం ఘనంగా నిర్వహించారు. హనుమకొండ జిల్లా కలెక్టరేట్ కార్యాలయం ఆవరణలో జరిగిన ఈ వేడుకలను 108 ప్రాజెక్టు ఆఫీసర్ పాటి శివకుమార్ ముఖ్యఅతిథిగా హాజరై కేక్‌కట్ చేసి పైలెట్ వేడుకలను ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రజలు వివిధ రకాల ప్రమాదాలకు, విపత్తులకు గురైనప్పుడు ప్రజల ప్రాణాలను రక్షించడంలో 108 పైలెట్స్ ప్రాణదాతలు వివరిస్తున్న తీరు అభినందనీయమన్నారు. అత్యవసర సేవలలో భాగంగా వారి కుటుంబాలలో అనేక కష్టనష్టాలు ఉన్నప్పటికీ ఉద్యోగ ధర్మం కోసం, ప్రజాసేవకు పాటుపడుతున్నారని,108 పైలెట్స్ సేవలను కొనియాడారు.ఈ కార్యక్రమంలో హనుమకొండ, వరంగల్ జిల్లా మేనేజర్స్ లక్షణ్ ,రాము ఉత్తమ పైలెట్స్‌కు ప్రశంసా పత్రాల అందజేశారు. హనుమకొండ వరంగల్ జిల్లాలో పరిధిలో 108, 102 వాహనాలకు పైలట్లుగా వ్యవహరిస్తున్న వరంగల్ జిల్లా కు చెందిన మోడి సుమన్,పాముల అర్జున్ వర్మ లకు నేషనల్ పైలెట్ డే సందర్భంగా ఏంఆర్ఐ సంస్థ వారి సేవలను గుర్తించి జిల్లా ఉత్తమ పైలట్సుగా ప్రశంసా పత్రాలను అందజేశారు. కార్యక్రమంలో 108 సిబ్బంది, ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

## సారంగపాణిని కలిసిన రాజేష్ ఖన్నా

**నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా**

వరంగల్ జిల్లా ఫిషర్ మెన్ కాంగ్రెస్ మత్స్య విభాగం చైర్మన్‌గా ఇటీవలే నియ మితులైన వర్ధన్నపేటకు చెందిన గుడిబోయిన సారంగపాణిని తెలంగాణ గంగపుత్ర సంఘం రాష్ట్ర కార్యదర్శి టంగుటూరి రాజేష్ కన్నా మర్యదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ రాష్ట్ర ప్రభుత్వం తరుపున మత్యకారుల కోసం అమలు చేస్తున్న వివిధ సన్షేమా పథకాలలో కొత్తగా ఏర్పాటు మత్య సహకార సంఘాలలో మహిళ మత్యకార సంఘలు మార్కెటింగ్ సొసైటీలు ఇతర సభ్యత్వ నమోదు కార్యక్రమాలతో తొలుత సాంప్రదాయ బెస్త గంగపుత్రులకు ప్రాధాన్యత కల్పించే విధముగా కృషి చేస్తూ వారి అభ్యున్నతికి కృషి చేయాలని కోరారు.

## కలెక్టర్ ఆదేశాలు బేఖాతరు..

**ఇన్చార్జి వీసీకి, ప్రభుత్వ ముఖ్య కార్యదర్శికి ఫిర్యాదు**

**నవతెలంగాణ -హనుమకొండ చౌరస్తా**

కాకతీయ యూనివర్సిటీ గత వారం రోజుల కింద కేయూ ఒప్పంద అధ్యాపకులయిన డా. లక్ష్మా రెడ్డి (జంతుశాస్త్రం), ఆర్.డీ ప్రసాద్ (మెకానికల్ ఇంజినీరింగ్), శ్రీధర్ లోతు (ఎకనామిక్స్ విభాగం)లు ఎన్నికల కోడ్ ను ఉల్లంఘించి ఒక రాజకీయ పార్టీ అభ్యర్థి నీ కలిశారని వారిపై చర్యలు తీసుకోవాలని జిల్లా ఎలక్షన్ అధికారి, జిల్లా కలెక్టర్ కు హన్మకొండ కు చెందిన శైలేంద్ర ఫిర్యాదు చేసిన విషయం తెలిసిందే. దీనిపై జిల్లా కలెక్టర్ ఆదేశానుసారం హన్మకొండ ఏ.ఆర్.వో ఆర్.డీ.వో లు విచారణ జరిపి జిల్లా కలెక్టర్ కు నివేదిక అందచేసారు. ఈ నివేదిక ఆధారంగా వరంగల్ పార్లమెంటరీ నియోజకవర్గానికి పోటీ చేస్తున్న ఒక రాజకీయ పార్టీకి చెందిన అభ్యర్థికి, తమ క్రియాశీల మద్దతును తెలియజేసి మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్‌ను ఉల్లంఘించారని, వారిపై క్రమశిక్షణా శాఖాపరమైన చర్యలను ప్రారంభించాలని జిల్లా కలెక్టర్, ఎన్నికల అధికారి కేయూ రిజిస్ట్రార్, మాజీ వీసీ లకు ఉత్తర్వులు కూడా జారీ చేసారు.

వీసీ వాకాటి కరుణకు, ప్రభుత్వ చీఫ్ సెక్రటరీ కి రిజిస్ట్రార్ పై ఫిర్యాదు

వారం రోజులు గడిచినా ఇప్పటి వరకు చర్యలు తీసుకోకపోవడంతో ఫిర్యాదు దారుడు తెలంగాణ ఎలక్షన్ అధికారి వికాస్ రాజ్ కు ఫిర్యాదు చేసారు. ఆర్.డీ.వో విచారణలోనే ఒప్పంద అధ్యాపకులు వివరణ ఇచ్చారని మళ్ళీ కేయూ రిజిస్ట్రార్, వీసీ లు వారి నుండి వివరణ కొరకు ఆదేశాలు ఇవ్వాల్సిన అవసరం లేదని, ఒప్పంద అధ్యాపకులతో కేయూ అధికారులు లోపాయి కారి ఒప్పందాలు చేసుకొని చర్యలు తీసుకోవడానికి వెనుకంజ వేస్తున్నారని రాష్ట్ర ఎన్నికల అధికారికి ఫిర్యాదులో తెలిపారు. కలెక్టర్ ఉత్తర్వులను ఉల్లంఘించిన రిజిస్ట్రార్ ప్రో. మల్లారెడ్డి పై ఇన్చార్జి వీసీ వాకాటి కరుణ, ప్రభుత్వ చీఫ్ సెక్రటరీ కి శనివారం ఫిర్యాదు చేసినట్లు ఎలక్షన్ మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ ధిక్కరించిన ముగ్గురు అధ్యాపకులపై చర్యలు తీసుకోవాలని జిల్లా ఎన్నికల అధికారికి ఫిర్యాదు చేసినట్లు శైలేంద్ర తెలిపారు.

# మినరల్ వాటర్ పేరుతో దందా..

**-అనుమతి లేని ప్లాంట్లే అధికం**

**- ప్రజా ఆరోగ్యానికి ప్రమాదం**

**పట్టించుకోని ఎఫ్ఎస్ఎస్ఎఐ అధికారులు**



**నవతెలంగాణ-ఆత్మకూరు**

పట్టణాలే కాకుండా గ్రామాల్లో కూడా ప్రజలు ధనిక, పేద అని తేడా లేకుండా అందరూ తాగేందుకు కోసం మినరల్ వాటర్‌నే వాడు తున్నారు. దీన్ని ఆసరాగా తీసుకున్న కొంతమంది వ్యాపారులు పుట్టగొడుగుల్లా వాటర్‌ప్లాంట్లను ఏర్పాటు చేసుకుని నాణ్యతా ప్రమాణాలు పాటించ కుండా మినరల్ వాటర్‌ను సరఫరా చేస్తూ సొమ్ము చేసుకుంటున్నారు. కనీస ప్రమాణాలు పాటించి మినరల్ వాటర్‌ను సరఫరా చేయాల్సిన ప్లాంట్ల నిర్వాహకులు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తూ ప్రజల ఆరోగ్యంతో చెలగాటమాడుతున్నారని ప్రజల నుంచి తీవ్ర ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.

ముఖ్యంగా చెరువుల పక్కన బోర్లు వేసి ఈ వాటర్ దందాకు తెర లేపుతున్నారు. ఇప్పటికే కొన్ని గ్రామాల్లోని చెరువుల్లో బోర్లు వేసి అదే నీటిని వాటర్ ప్లాంట్లకు వాడుతున్నారు. నేపథ్యంలో కనీస నాణ్యత పాటించకుండానే ఆ నీటిని ప్రజలకు సరఫరా చేస్తూ ప్రజల ఆరోగ్యంతో చెలగాటం ఆడుతూ డబ్బులు దండుకుంటున్నారు. మినరల్ వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేయాలంటే ముందుగా ఐసీఐ, బీఎస్ఐ ధ్రువీకరణ పత్రాలు పొందాలి. కానీ ధ్రువీకరణ పత్రాలు, ఎలాంటి అనుమతులు లేకుండా కనీస ప్రమాణాలు పాటించకుండా ప్లాంట్లను నిర్వహిస్తున్నారు.వాటర్ ప్లాంట్లపై అధికారులు పట్టీ పట్టినట్లు వ్యవహరిస్తున్నారని ప్రజలు బహిరంగా ఆరోపిస్తున్నారు. గ్రామాలలో నిర్వహించే మినరల్ వాటర్ ప్లాంట్ల యజమానులు ఆడింది ఆట పాడిందే పాటగా మారిందని స్థానికులు విమర్శిస్తున్నారు. నీటి స్వచ్ఛతను లెక్కించే పరికరాలు లేకుండా మామూలు ఫిల్టర్ నీటిని క్యాన్ల ద్వారా ప్రజలకు సరఫరా చేస్తున్నారు. దీంతో ప్రజలు అనారోగ్యం బారిన పడే అవకాశాలు ఉన్నాయని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

**మండల వ్యాప్తంగా అనుమతులు లేని ప్లాంట్లే ఎక్కువ**

ఆత్మకూరు మండల పరిధిలోని 16 గ్రామాల్లో సుమారు పదుల సంఖ్యలో ఈ వాటర్ ప్లాంట్లు ఉన్నాయి. వీటికి ఐసీఎంఆర్ మార్క్ లేకుండా నీటి వ్యాపారం చేస్తున్నా సంబంధిత అధికారులు ఇప్పటి వరకు తనిఖీలు చేసిన దాఖలాలు లేవు. వాటర్ ప్లాంట్లలో వాడే పరికరాలు నాసిరకం కావడంతో పాటు వాటిని సరిగా శుభ్ర పరచకపోవడంతో ఫంగస్ చేరి రోగాలు వచ్చే అవకాశం ఉందని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అవే వాటర్ ప్లాంట్‌లో కూల్ వాటర్ క్యాన్‌లకు ఒక్కొక్కటి రూ.25 నుండి రూ.35వరకు వసూలు చేస్తూ అక్రమంగా దండుకుంటున్నారు. కొన్ని ప్లాంట్లకు ఎలాంటి అనుమతులు లేవని, అయినా అధికారులు పట్టించుకోవడం లేదని మండల ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ప్లాంట్లలో తనిఖీలు చేపట్టాలని మండల ప్రజలు కోరు తున్నారు. అనుమతులు లేని, నాణ్యత పాటించని వాటర్ ప్లాంట్లపై సంబంధిత అధికారులు తగు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

**పట్టించుకోని (ఎఫ్ఎస్ఎస్ఏఐ) ఫుడ్ సేఫ్టీ అండ్ స్టాండర్డ్ అథారిటీ ఆఫ్ ఇండియా అధికారులు**

మండలంలో ఉన్న వాటర్ ప్లాంట్లను ఫుడ్ సేఫ్టీ అండ్ స్టాండర్డ్ అథారిటీ ఆఫ్ ఇండియా అధికారులు ప్రతి వాటర్ ప్లాంట్లను క్షుణ్ణంగా పరిశీలించి బీఎస్ఐ, ఐఎస్ఐ సర్టిఫికెట్లు పరిశీలించి నిర్వాహణకు అనుమతులు ఇవ్వాల్సి ఉంటుంది. కానీ సంబంధిత అధికారులు మండలంలో ఉన్న ఏ ఒక్క వాటర్ ప్లాంట్‌ను తనిఖీ చేయకపోవడం శోచనీయం. ప్రజారోగ్యం ప్రమాదంలో ఉన్నందున ఫుడ్ సేఫ్టీ జిల్లా అధికారులు వెంటనే స్పందించి మండలంలో ఉన్న వాటర్ ప్లాంట్లను తనిఖీ నిర్వహించి అనుమతి లేని వాటిపై చర్యలు తీసుకోని, ప్రజా ఆరోగ్యాలు కాపాడాలని మండల ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

# అంతర్ జిల్లా దొంగల ముఠా అరెస్టు

**రూ.10.9లక్షల విలువ చేసే సొత్తు స్వాధీనం...**

**ఒక ఆటో సీజ్**

**ప్రతిభకనబర్చిన పోలీసు సిబ్బందికి నగదు రివార్డు**

**వివరాలు వెల్లడించిన ఇన్‌స్పెక్టర్ జవ్వాజీ సురేష్**



**నవతెలంగాణ-హసన్‌పర్తి**

కన్నపు నేరాలకు పాల్పడుతున్న అంతర్ జిల్లా దొంగల ముఠాను అరెస్టు చేసి రూ10.9 లక్షల విలువ చేసే వెండి, బంగారు ఆభరణాలతో పాటు ఎల్ఈడీ టీవీ, 32 స్మార్ట్ ఫోన్‌లు స్వాధీనం చేసుకొని ఆటోను సీజ్ చేసినట్లు ఇన్‌స్పెక్టర్ జవ్వాజి సురేష్ తెలిపారు. వరంగల్ నగర పోలీసు కమిషనర్ అంబర్ కిషోర్‌ఝా, కాజీపేట ఏసీపీ తిరుమల్ ఆదేశాల మేరకు వరంగల్ పోలీసు కమిషనరేట్ పరిధి కాజీపేట సబ్ డివిజన్ పరిధి హసన్‌పర్తి, ఎల్కతుర్తి పోలీసు స్టేషన్ పరిధిలో పలు దొంగతనాలకు పాల్పడుతున్న నిందితుల అరెస్టుకు సంబందించిన వివరాలను హసన్‌పర్తి ఇన్‌స్పెక్టర్ సురేష్ వివరాలను వెల్లడించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యాదగిరిగుట్టలో నివాసముంటున్న పాలకుర్తి మండల కేంద్రానికి చెందిన రాజారాం సోలంకి అలియాస్ గోవిందు లక్ష్మణ్, హైదరాబాద్ చాంద్రాయణగుట్ట బాబానగర్‌కు చెందిన సొలంకి రాజుచావాన్‌లు ఇద్దరు జల్సాలకు అలవాటుపడి ఒక ముఠాగా ఏర్పడి అర్ధరాత్రి నిద్రిస్తున్న ఇండ్లతో పాటు తాళం వేసి ఉన్న ఇంట్లో రాడ్ ఉపయోగించి తాళం పగులగొటి అందులో స్మార్ట్‌ఫోన్‌లు, టీవీలు, విలువైన వస్తువులు బంగారు, వెండి ఆభరణాలను దోచుకెళ్తుంటారు. వీరు పగటి పూట ఆటోలో రెక్కి నిర్వహించి ఎవరూ లేని ప్రదేశాలను ఎంచుకొని రాత్రి పూట ఆ ప్రదేశాలలో మొబైల్ ఫోన్లు, విలువైన వస్తువులు దొంగతనం చేసి వచ్చిన సొత్తుతో జల్సాలు చేసుకుంటారు. ఇలా దొంగతనం చేసిన సొమ్మును, ఫోన్లను, టీవీలను హైదరాబాద్‌లోని జుమానాబాద్ బజార్లో గుర్తు తెలియని వ్యక్తులకు అమ్ముతుంటారు. ఈ క్రమంలోనే హసన్‌పర్తి పోలీసు స్టేషన్ పరిధి నల్లగట్టుగుట్ట శివారులో ఇన్‌స్పెక్టర్ జవ్వాజి సురేష్, ఎస్సైలు కందాల అశోక్, రాజు, క్రైం కానిస్టేబుల్ క్రాంతికుమార్, ఎ.మధు, ఎం.మధుకర్‌రెడ్డి, ఎం.సోమన్న, ఐడీ అసిసెంట్ సల్మాన్‌పాషా, నగేష్‌లు వాహనాలు తనిఖీ చేస్తుండగా అనుమానాస్పదంగా ఒక ఆటో వారిని చూసి ఆపకుండా తప్పించుకొని పారిపోతోంది. వెంటనే అప్రమత్తమైన పోలీసు సిబ్బంది వారిని వెంబడించి అదుపులోకి తీసుకొని వారు ప్రయాణిస్తున్న ఆటోను సీజ్ చేసి వారి వద్ద రూ.5.60లక్షల విలువ గల బంగారు ఆభరణాలు, రూ.20 వేల విలువ గల వెండి ఆభరణాలు, రూ.30 వేల విలువైన ఎల్ఈడీ టీవీ, రూ.4.80 లక్షల విలువైన 32 స్మార్ట్ ఫోన్లు మొత్తం రూ.10లక్షల 9వేల సొత్తును స్వాధీనం చేసుకొని రిమాండ్‌కు తరలించినట్లు తెలిపారు. నిందితులను పట్టుకొనుటలో అత్యంత ప్రతిభకనబర్చిన పోలీసు సిబ్బందికి ఇన్‌స్పెక్టర్ సురేష్ నగదు పారితోషకాన్ని అందజేసి అభినందించారు. ఈ సమావేశంలో ఇన్‌స్పెక్టర్ సురేష్‌తో పాటు ఎస్సైలు అశోక్, రాజు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# రక్తదానం చేయడం ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత

**నవతెలంగాణ-సుబేదారి**

రక్తదానం చేయడం ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యతని వాకర్ అసోసియేషన్ గవర్నర్ పి.ఎల్లాగౌడ్, అధ్యక్షులు వంగ రాజిరెడ్డి అన్నారు. ఏకశిలా పార్క్ వాకర్ అసోసియేషన్, ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో ఆదివారం హనుమకొండలోని ఏకశిల పార్క్‌లో రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ రక్తం అవసరమైన వారికి మనం చేసే రక్తదానం వల్ల కలిగే ప్రయోజనాలు ఎక్కువగా ఉంటాయని, ఒకరు రక్తదానం చేయడం వల్ల ముగ్గురి నిండు ప్రాణాలను కాపాడే అవకాశం ఉందని తెలిపారు. రక్తదానం చేయడం వల్ల గ్రహీతులకే ప్రయోజనంతో పాటు రక్తదానం దాతలకు కూడా వారి ఆరోగ్య ప్రయోజనాలు కూడా మెరుగవుతాయని అన్నారు. ప్రతి మనిషి రక్తదానం చేయాలని, రాబోయే కాలంలో హనుమకొండ జిల్లా వ్యాప్తంగా ఏకశిలా పార్కు వాకర్స్ ఇన్ ఆధ్వర్యంలో మరిన్ని ప్రాంతాల్లో రక్తదాన శిబిరాలు నిర్వహించి సామాజిక బాధ్యతగా మా వంతు కృషి చేస్తామని వారు అన్నారు. కార్యక్రమంలో సుమారుగా 50మందికి పైగా వాకర్స్ రక్తదానం చేశారు. ఈ కార్యక్రమంలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ప్రతినిధి పుల్లూరి వేణుగోపాల్, ఏకశిలా పార్క్ వాకర్స్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు దశరథ రామ్ రెడ్డి,ప్రధాన కార్యదర్శి పడాల సోమయ్య, సహాయ కార్యదర్శి వీరస్వామి, రవీందర్ యాదవ్,ఉపాధ్యక్షులు రాజిరెడ్డి, కోశాధికారి రవీందర్‌రావు, పీఆర్ఓ వేల్పుల సారంగపాణి, అనూరాధ, వాకర్స్ తదితరులు పాల్గొన్నారు.



# ముగిసిన బహ్మోత్సవాలు

**నవతెలంగాణ-శాయంపేట**

శాయంపేట గ్రామంలోని శ్రీ మత్స్యగిరి స్వామి తిరుకళ్యాణ బ్రహ్మోత్సవాలు ఆదివారం పండిత సన్మాన కార్యక్రమం తో ముగిసినట్లు ఆలయ అర్చకులు అరుట్ల కష్ణమాచార్యులు, ఆలయ కమిటీ చైర్మన్ సామల బిక్షపతి తెలిపారు. బ్రహ్మోత్సవాలలో భాగంగా శనివారం రాత్రి యాగ్నికులు వీరవల్లి వేణుగోపాలచార్యులు, ఆలయ అర్చకులు అరుట్ల కష్ణమాచారి నాగవల్లి, విశ్వక్సేన ఆరాధన స్వస్తి, పుణ్యాహవాచనము, ద్వాదశ ఆరాధన, పుష్ప యాగాన్ని కన్నుల పండుగగా నిర్వహించారు. శ్రీదేవి భూదేవి సమేత శ్రీ మత్స్యగిరి స్వామి ఉత్సవ విగ్రహాలను పల్లకిలో ఊరేగిస్తూ వేద పారాయణాలను వినిపించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు జిన్నా ప్రతాప్ సేనారెడ్డి, కపాకర్ రెడ్డి, గట్ల భగవాన్ రెడ్డి, భక్తులు పాల్గొన్నారు.





## రోహిణి కార్తె మొదలవడంతో కొనసాగుతున్న ఏరువాక

**నవతెలంగాణ -వేలేరు**

మండల కేంద్రం వేలేరుతో పాటు పలు గ్రామాలలో ఇటీవల కురిసిన తొలకరి జల్లులకు భూమి పదును వారడంతో బలమైన కార్తి, రోహిణి కార్తి మొదలవడంతో రైతులు విత్తనాలు వేయడం మొదలుపెట్టి ఏరువాక కొనసాగిస్తున్నారు. మండల కేంద్రానికి చెందిన రైతు జుర్రు సంపత్ తన వ్యవసాయ భూమిలో మొక్కజొన్న విత్తనాలను విత్తుతున్న సందర్భంగా 'నవతెలంగాణ' ఆ రైతును ఏరువాకపై అడిగి తెలుసుకుంది. రోహిణి కార్తి బలమైన కార్తి అని, ఈ కార్తి మొదట్లో బావులలో నీళ్ళ ఉన్న రైతులు విత్తనాలు వేస్తే పంట ఏపుగా పెరిగి దిగుబడి అధికంగా వస్తుందన్నారు. బలమైన కార్తీ కావడంతో మొక్కజొన్న, పత్తి తదితర పంటలు మంచిగా పండుతాయని, దీనికి నీటి అవసరం కూడా ఉంటుందని బావులలో నీరు ఉంటే విత్తనాలు వేసుకోవడం మంచిదని సూచించారు.



## మృతుని కుటుంబానికి పరామర్శ

**నవతెలంగాణ-హసన్‌పర్తి**

మండలంలోని సీతంపేటకు చెందిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్త జంపాల మురళీధర్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. మృతి విషయం తెలిసిన వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్.నాగరాజు ఆదేశాల మేరకు స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు మృతుని కుటుంబాన్ని కలిసి పరామర్శించి మనోధైర్యాన్ని కల్పించారు. అనంతరం రూ.5వేల ఆర్థికసాయంతో పాటు 50కిలోల బియ్యం బస్తాను అందజేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ అధ్యక్షుడు జాడి రాజీవ్‌గాంధీ, పీఏసీఎస్ మాజీ చైర్మెన్ తోకల లక్ష్మారెడ్డి, యూత్ నాయకుడు తోకల జగన్మోహన్‌రెడ్డి, గిన్నారపు భిక్షపతి, గుజ్జుల నరేందర్, ఓదెలు, నక్క రాజు, బండారి సురేష్, వల్లాల క్రాంతి, గిన్నారపు రవిందర్, బొక్క హరిబాబు, జంపాల శ్రీనివాస్, జంపాల వెంకటేష్ తదితరులున్నారు.



## ఫేక్ న్యూస్, మార్ఫింగ్ వీడియోల ప్రచారంపై కేయూలో ఫిర్యాదు

**నవతెలంగాణ-హసన్‌పర్తి**

ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి ఏనుగుల రాకేష్‌రెడ్డిపై మార్ఫింగ్ వీడియోలు ప్రచారం చేస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతూ శుక్రవారం కాకతీయ యూనివర్సిటీ పోలీసు స్టేషన్‌లో బీఆర్ఎస్ నాయకులు లిఖిత పూర్వకమైన ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేసిన వారిలో బీఆర్ఎస్‌వీ రాష్ట్ర సీనియర్ నాయకులు డాక్టర్ పాలమాకుల కొమురయ్య, కత్తెరపల్లి దామోదర్, బీఆర్ఎస్‌వీ కేయూ ఇంచార్జి జట్టి రాజేందర్, కందికొండ తిరుపతి, పిన్నింటి విజయ్‌కుమార్ తదితరులున్నారు.



**టీపీసీసీ కల్లుగీత కార్మిక విభాగం**

## రాష్ట్ర కార్యదర్శిగా రావుల వెంకటరమేష్‌గౌడ్

**నవతెలంగాణ-నయీమ్‌నగర్**

తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ(టీపీసీసీ) కల్లుగీత కార్మిక విభాగం రాష్ట్ర కార్యదర్శిగా రావుల వెంకటరమేష్‌గౌడ్ నియామకమయ్యారు. ఈ సందర్భంగా వెంకట రమేష్ గౌడ్ మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి తనకి ఈ అవకాశం కల్పించిన సీఎం రేవంత్‌రెడ్డి, టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ బొమ్మ మహేష్‌కుమార్‌గౌడ్, వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు, ఏఐసీసీ నేత కత్తి వెంకటస్వామిగౌడ్, డీసీసీబీ చైర్మెన్ మార్నేని రవీందర్‌రావు, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు బైరి రవికష్ణగౌడ్, రాష్ట్ర ఓబిసి కోఆర్డినేటర్ బండారి జనార్ధన్‌గౌడ్, కూనూరి రంజిత్‌గౌడ్‌కు కతజ్ఞతలు తెలిపారు.

## గ్రామ కార్యదర్శిపై చర్యలు తీసుకోవాలి

**నవతెలంగాణ-మహదేవపూర్**

గ్రామంలో ఒక మనిషి బతికి ఉన్నాడా..చనిపోయాడా తెలియకుండా విధులు నిర్వహిస్తున్న పంచాయతీ కార్యదర్శిపై ఉన్నతాధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలని బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి సూరం మహేష్‌రెడ్డి డిమాండ్ చేశారు. మనిషి బతికుండా చనిపోయినట్లు ధృవీకరించి అతనికి వచ్చే వృద్ధాప్య పింఛన్‌ను నిలిపేసిన కార్యదర్శిని విధుల నుంచి తప్పించి బాధితుడికి వెంటనే పింఛన్ మంజూరు చేయాలని కలెక్టర్‌కు విజ్ఞప్తి చేశారు.

## జిల్లాకు వీరనారి చాకలి ఐలమ్మ పేరు పెట్టాలి

- తెలంగాణ రజక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మదార్

నవతెలంగాణ-లింగాలఘనపురం

జనగామ జిల్లాకు తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ పేరు పెట్టాలని తెలంగాణ రజక వృత్తిదారుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఏదునూరి మధార్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం మండలంలోని నవాబుపేట్ తెలంగాణ రజక వత్తిదారుల సంఘం ముఖ్య కార్యకర్తల సమావేశం తెలంగాణ రజక వత్తిదారుల సంఘం జిల్లా అధ్యక్షులు మైలారం వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఆయన



మాట్లాడుతూ జనగామ ప్రాంత తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటానికి పుట్టినిల్లు అని అన్నారు. చారిత్రక సాయుధ పోరాటంలో నిజాం ప్రభుత్వానికి ఎదురొడ్డు పోరాడిన గడ్డ జనగామ అని వారన్నారు. భూమికోసం భుక్తి కోసం వెట్టిచాకిరి విముక్తి కోసం తాడిత పీడిత సబ్బండ కులాలను ఏకం చేసి భూస్వాముల విధానాలకు వ్యతిరేకంగా శ్రామిక వర్గ ప్రయోజనం కొరకు తన జీవితాన్ని ధార పోసిన వీరవనిత చాకలి ఐలమ్మ అని తెలిపారు. చారిత్రిక నేపథ్యం ఉన్న జనగామ ప్రాంతానికి చాకలి ఐలమ్మ పేరు పెట్టాల్సిన అవశ్యకత ఎంతైనా ఉందని, గత ప్రభుత్వం చాకలి ఐలమ్మను గుర్తించి ఐలమ్మ జయంతి, వర్ధంతిని ప్రభుత్వం అధికారికంగా జరపాలని తీర్మానం చేసిందన్నారు. ప్రభుత్వం పరిశీలించి ఐలమ్మ పేరు ప్రకటన చేయాలని వారు అన్నారు.

అనంతరం నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది. అధ్యక్షులుగా ఐలాపురం బిక్షపతి, ఉపాధ్యక్షులుగా పొదల సోమరాజు, కార్యదర్శిగా పొదల బిక్షపతి, సహాయ కార్యదర్శిగా ఐలాపురం సోమయ్య, కమిటీ సభ్యులుగా పొదల రాజమణి, ఐలాపురం రేష్మ, లొకుంట్ల పద్మ, ఐలాపురం సోమయ్య, పోలాస రామ్మూర్తి, జ్యోతి, రాములు, ఉదర సారయ్యలను ఎన్నుకున్నారు.



## శివునిపల్లిలో బీరప్ప కళ్యాణ మహోత్సవం

- పాల్గొన్న ఎమ్మెల్యే కడియం శ్రీహరి

నవతెలంగాణ-స్టేషన్‌ఘనపూర్

మండలంలోని శివునిపల్లి గ్రామంలో కురుమల ఆరాధ్యదైవం బీరప్ప స్వామి, కామరాతి కళ్యాణ మహోత్సవం కురుమ సంఘం ఆధ్వర్యంలో ఆదివారం జరిగింది. ఈ మేరకు హాజరైన ఎమ్మెల్యే కడియం శ్రీహరి ప్రత్యేక పూజలు చేశారు. ఒగ్గు కళాకారులు, భక్తులతో కాసేపు కడియం ముచ్చటించారు. ఈ కార్యక్రమంలో నాయకులు బూర్ల శంకర్, గుడి సంఘం అధ్యక్షులు మ్యాకల మల్లేశం, నాయకులు బండారి అయ్యాలు, పెద్దివెంకటయ్య, ఉడుత రాజశేఖర్, గుంటి శ్యాం, మీస క్రిష్ణ, విష్ణు, పారం లింగయ్య, ఐలయ్య, మ్యాకల వెంకన్న, బండారి శంకర్, కుమార్, ఆగమల్లు, పెద్ది రాజు, తదితరులు పాల్గొన్నారు.



## బాధిత కుటుంబాలకు కడియం పరామర్శ

నవతెలంగాణ-స్టేషన్‌ఘనపూర్

బాధిత కుటుంబాలను ఆదివారం స్టేషన్‌ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి పరామర్శించారు. మండలంలోని తానేదార్‌పల్లి గ్రామ పాస్టర్ గంధమాల ఆనందం అనారోగ్యంతో మృతి చెందగా వారి మృతదేహానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం మండల కేంద్రానికి చెందిన సాంబారి శ్రీనివాస్ ఇటీవల రైలు ప్రమాదంలో రెండు కాళ్ళు కోల్పోగా పరామర్శించి, ధైర్యం చెప్పి కుటుంబానికి అండగా ఉంటామన్నారు. అలాగే ఇటీవల అనారోగ్యంతో మరణించిన మాజీ వార్డు సభ్యులు కొలిపాక వేణు తల్లి, కొలిపాక అహల్య చిత్రపటానికి పూల మాల వేసి నివాళులర్పించి బాధిత కుటుంబసభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు చింతకుంట్ల నరేందర్ రెడ్డి, బెలిదే వెంకన్న, బూర్ల శంకర్, పోగుల సారంగపాణి మండలాధ్యక్షుడు శిరీష్ రెడ్డి, ఎంపీటీసీ గన్ను నర్సింహులు, గుర్రం రాజు, తోట సత్యం, నీల గట్టయ్య, పెసరు సారయ్య, గుర్రం ఫాతి కుమార్, బూర్ల రాజు, జ్యోతి రెడ్డి, బొల్లు లక్ష్మి, గట్టు పద్మ, కొలిపాక సతీష్, బైరి బాలరాజు, చిగురు సరిత, అరుణ్, సుజాత, తదితరులు పాల్గొన్నారు.



## గట్టగళ్ల కరుణాకర్‌కు నివాళులు

నవతెలంగాణ-లింగాలఘనపురం

మండల కేంద్రానికి చెందిన జిల్లా దిశ కమిటీ సభ్యురాలు ఉడుగుల భాగ్యలక్ష్మీ చిన్నాన్న కుమారుడు గట్టగళ్ల కరుణాకర్ ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్‌తో మృతి చెందారు. ఆదివారం మాజీ ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్య కరుణాకర్ ఇంటిని సందర్శించి, వారి మృత దేహంపై పూలమాల వేసి నివాళులర్పించి, వారి కుటుంబసభ్యులను పరామర్శించారు. మృతుడి కుటుంబానికి ఐదు వేల రూపాయల ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో మాజీ మండలాధ్యక్షులు ఎదునూరు వీరన్న, మాజీ సర్పంచ్ బోయిని యాదగిరి, స్వామి, దిశ కమిటీ సభ్యురాలు ఉడుగుల భాగ్యలక్ష్మీ, మండల యూత్ అధ్యక్షుడు గట్టగళ్ల శ్రీహరి, గ్రామ శాఖ జనరల్ సెక్రెటరీ గట్టగళ్ళ నాగరాజు, బెజ్జం అశోక్, యువజన నాయకులు అనిల్, కుమార్, రాజు, మనీ, క్రాంతి యాకన్న, నాయకులు, బంధుమిత్రులు తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం

నవతెలంగాణ-స్టేషన్‌ఘనపూర్

మండలంలోని ఇప్పగూడెం గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1989-90 పదవ తరగతి పూర్వ విద్యార్థులు ఆదివారం ఆత్మీయ సమ్మేళనం జరుపుకున్నారు. నాటి ఉపాధ్యాయులు శ్రీనివాస్ రెడ్డి, వెంకట స్వామిలను ఘనంగా సన్మానించారు. ఇన్ని సంవత్సరాల తర్వాత నాటి స్నేహితులను కలుసుకోవడంతో వారి ఆనందానికి అవధులు లేవు. ఒకరినొకరు ఆత్మీయంగా పలుకరించుకొని యోగ క్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ఈకార్యక్రమంలో పూర్వ విద్యార్థులు తోట వెంకన్న, బత్తుల బాలరాజు, యాదవ రెడ్డి, ఓరుగంటి సత్తయ్య, యాదగిరి, మొగుడుంపురం ఉమాకిషోర్ కుమార్, గీతాంజలి, పద్మ, విజయ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రవీణ్ జన్మదిన వేడుకలు

నవతెలంగాణ-లింగాలఘనపురం



మండలం నెల్లుట్ల గ్రామంలో తన వ్యక్తిగత కార్యాలయంలో నెలపోగుల గ్రామశాఖ అధ్యక్షులు గైని ప్రవీణ్ జన్మదిన సందర్భంగా జెడ్పీటీసీ గుడి వంశీధర్ రెడ్డి కేక్ కట్ చేయించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు శివకుమార్, రాష్ట్ర నాయకులు దీలిప్ రెడ్డి, మాజీ ఎంపీటీసీలు మధు, మల్లేశం, గణపతి, నాయకులు మోహన్, అనిల్, రాజారవీందర్ రెడ్డి, సంపత్, ఆంజనేయులు, భీమా రాజు, కుమార్ స్వామి, కాంగ్రెస్ నేతలు పాల్గొన్నారు.

# పోలింగ్‌కు సర్వం సన్నద్ధం : జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్





నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

నేడు నిర్వహించే వరంగల్-ఖమ్మం-నల్గొండ పట్టభద్రుల ఎంఎల్సీ ఉప ఎన్నికల పోలింగ్‌కు సర్వం సన్నద్ధమైనట్లు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు. ఆదివారం సమీకత కలెక్టర్ కార్యాలయంలోని ప్రధాన సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన పోస్టల్ బ్యాలెట్‌ల డిస్ట్రిబ్యూషన్ ప్రక్రియను అదనపు కలెక్టర్ (రెవెన్యూ) రోహిత్ సింగ్‌తో కలిసి జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ పర్యవేక్షించారు. ఈ సందర్భంగా పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నికల నిర్వహణలో భాగంగా ఎన్నికల పోలింగ్ సామాగ్రి పంపిణీ కోసం నిర్వహించిన కౌంటర్‌లను పరిశీలించి, సిబ్బందికి తగిన సూచనలు చేశారు. పోస్టల్ బ్యాలెట్ పేపర్‌లను, ఓటింగ్ కంపార్ట్మెంట్‌లను, ఇతర సంబంధిత ఎన్నికల సామాగ్రిని పరిశీలించి, పోలింగ్ సిబ్బంది తగిన జాగ్రత్త చర్యలు పాటించాలని సూచించారు. ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా పోలింగ్ అధికారులు, సిబ్బంది పోలింగ్ సామాగ్రిని సరిచూసుకోవాలని, చెక్‌లిస్ట్ ఆధారంగా ఎన్నికల నిర్వహణకు అవసరమైన సామాగ్రిని అత్యంత జాగ్రత్తగా పరిశీలించుకొని తీసుకెళ్లాలని వివరించారు. అదే విధంగా పోస్టల్ బాక్సులను తనిఖీ చేసి, పీఎస్‌ల వారీగా తమకు కేటాయించిన వాటిని ఎంతో జాగ్రత్తగా తీసుకెళ్లాలని సిబ్బందికి సూచించారు. సెక్టార్ అధికారులు (5), రూట్ అధికారులు ఐదుగురిని విధుల్లో కేటాయించినట్లు తెలిపారు. అనంతరం ఏర్పాటు చేసిన ప్రభుత్వ వాహనాల్లోకి పోలింగ్ సామాగ్రి తరలింపు ప్రక్రియను తనిఖీ చేసి, పోలింగ్ సిబ్బందితో పాటు ఎస్కార్ట్ వాహనాలతో సకాలంలో నిర్దేశిత పోలింగ్ కేంద్రాలకు చేరుకునేలా పర్యవేక్షణ చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పోలింగ్ అధికారులు, సంబంధిత ఎన్నికల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

### 12 రకాల గుర్తింపు కార్డులతో ఓటు హక్కు...

ఓటరు గుర్తింపు కార్డు (ఎపిక్ కార్డు) లేకుంటే 12 రకాల ప్రత్యామ్నాయ ఫొటో గుర్తింపుకార్డులలో ఏదో ఒకదానిని చూపెట్టి తమ ఓటు హక్కును వినియోగించుకొనే అవకాశం ఎన్నికల సంఘం కల్పించిందని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎపిక్ కార్డు లేని వారు ఆధార్ కార్డు, ఎంజిఎన్ఆర్ఇజిఎ జాబ్ కార్డు, బ్యాంకు, పోస్ట్ ఆఫీస్ వారిచే జారీ చేసిన పాస్ పుస్తకాలు, కార్మిక మంత్రిత్వ శాఖ జారీ చేసిన ఆరోగ్య భీమా



స్మార్ట్ కార్డు, డ్రైవింగ్ లైసెన్స్, పాన్ కార్డు, ఎన్పీఆర్ కింద ఆర్జీఐ జారీ చేసిన స్మార్ట్ కార్డు, పాస్ పోర్టు, ఫొటోతో కూడిన పెన్షన్ డాక్యుమెంట్, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు, పీఎస్ యూలు, పబ్లిక్ లిమిటెడ్ సంస్థల ఉద్యోగులకు ఫొటోతో జారీ చేసిన ఐడీ కార్డు, ప్రత్యేక వైకల్యం ఐడీ కార్డు (యూడీఐడీ)లలో ఏదో ఒకదానితో ఓటు వేయవచ్చని తెలిపారు. జిల్లాలోని పట్టభద్రుల ఓటర్లు సమయం కేటాయించి తమ ఓటు హక్కును విధిగా, బాధ్యతాయుతంగా వినియోగించుకోవాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కోరారు.

### నేడు ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్...

**జనగామ :** నేడు జిల్లాలో వరంగల్-ఖమ్మం-నల్గొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నికల పోలింగ్ ప్రక్రియ ప్రారంభం కానుంది. సోమవారం ఉదయం 8 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు ఎన్నికల ప్రక్రియ కొనసాగనున్నట్లు ఎన్నికల సంఘం ప్రకటించింది. ఈ ఉపఎన్నికల్లో (52) మంది అభ్యర్థులు పోటీలో ఉన్నారు. జిల్లాలోని జనగామ, ఘనపూర్(స్టేషన్) డివిజన్ వ్యాప్తంగా 23,419 మంది పట్టభద్రులు ఓటు హక్కు వినియోగించుకోనున్నారు. ఇందుకోసం 27 పోలింగ్ కేంద్రాలను అధికారులు ఏర్పాటు చేశారు. పట్టభద్రుల ఉప ఎన్నికల్లో 34 మంది పీఓలు, 34 మంది ఏపీఓలు, 74 మంది ఓపీఓలు, 32 మంది మైక్రో అబ్జర్వర్‌లు విధులు నిర్వహించనున్నారు.

### 23,419 మంది గ్రాడ్యుయేట్ ఓటర్లు...

జిల్లాలోని జనగామ స్టేషన్‌ఘన్పూర్ నియోజకవర్గాలలో 23,419మంది గ్రాడ్యుయేట్ ఓటర్లు ఉన్నారు. ఇందులో 14,915 పురుషులు, 8,053 మంది స్త్రీలు, 1 థర్డ్ జెండర్ గ్రాడ్యుయేట్ ఓటర్లు ఉన్నారు. జిల్లాలో డివిజన్ల వారీగా చూసినప్పుడు జనగామ డివిజన్లో 14,806 మంది ఓటర్లు ఉండగా వారిలో పురుషులు 9,341, స్త్రీలు 5,544, థర్డ్



జెండర్ 1 గ్రాడ్యుయేట్ ఓటర్లు ఉన్నారు. స్టేషన్‌ఘన్పూర్ రెవెన్యూ డివిజన్ పరిధిలో మొత్తం 8,503 మంది గ్రాడ్యుయేట్ ఓటర్లు ఉండగా వారిలో పురుషులు 5,574, స్త్రీలు 2,959 మంది గ్రాడ్యుయేట్ ఓటర్లు సోమవారం తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారు.

### పోలింగ్ మెటీరియల్ పంపిణీ...

సమీకృత కలెక్టర్ కార్యాలయంలో ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ మెటీరియల్‌ను ఆదివారం పంపిణీ చేశారు. జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో పిఓలు ఏపీవోలు రోడ్డు అధికారులు హాజరయ్యారు. సంబంధిత పోలింగ్ మెటీరియలను ఐదు రూట్లలో ఐదు బస్సులలో పోలింగ్ అధికారులు తీసుకెళ్లారు.

**స్టేషన్‌ఘనపూర్ :** స్టేషన్‌ఘనపూర్ రెవెన్యూ డివిజన్ పరిధిలో అన్ని పోలింగ్ కేంద్రాల్లో సిబ్బందికి పోలింగ్ సామాగ్రితో వారికి కేటాయించిన కేంద్రాలకు సిబ్బంది చేరుకున్నారు. స్థానికంగా మూడు పోలింగ్‌స్టేషన్ల పరిధిలో 2,036 పట్టభద్రుల ఓటర్లు ఉన్నారని, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో తగు ఏర్పాట్లు కూడా పూర్తైనట్లు తహసీల్దార్ వెంకటేశ్వర్లు తెలిపారు. పట్టభద్రులు తమ ఓటు హక్కును బాధ్యతగా వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీడిఓ ఉమాదేవి, ఎస్సై నాగరాజు, పోలీస్, ఎన్నికల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

### పోలింగ్ సిబ్బందికి సూచనలు...

**లింగాలఘనపురం :** ఎమ్మెల్సీ ఉప ఎన్నికల్లో భాగంగా ఆదివారం మండల కేంద్రంలోని పోలింగ్ కేంద్రాన్ని జనగామ రూరల్ సిఐ శ్రీనివాస్ సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జెడ్పీఎస్ఎస్ పోలింగ్ స్టేషన్‌ను పిఎస్17,18లో పోలింగ్ విధులు నిర్వహించే పోలీస్ సిబ్బందికి తగిన సూచనలుచేశారు. వీరితోపాటు ఎస్ఐ రాజు, ఏఎస్ఐ అమరేందర్ రెడ్డి పోలీస్ సిబ్బంది ఉన్నారు.









# పోస్టాఫీస్‌లో అదనపు సిబ్బందిని నియమించాలి

- ఆరు గ్రామ పంచాయతీలు... మూడు గ్రామాలు...
- 1400 మంది ఆసరా పెన్షన్ దారులు
- ఒక్కడే బ్రాంచ్ పోస్ట్ మాస్టర్ - ఇబ్బందులు పడుతున్న ప్రజలు

నవతెలంగాణ-పాలకుర్తి రూరల్

పాలకుర్తి మండలంలోని గూడూరు పోస్టాఫీస్ పరిధిలో ఆరు గ్రామపంచాయతీలు, మూడు శివారు గ్రామాలు ఉన్నాయి. మండలంలో పోస్టాఫీసు సర్వీసు గ్రామాలు ఎక్కువ ఉన్న పోస్టాఫీస్ గూడూరు అనే చెప్పవచ్చు. గోపాలపురం, కృష్ణాపురం తండ, నరసింగపూర్ తండ, రాఘవాపురం, తిరుమలగిరి, గూడూరు శివారు గ్రామాలైన జానకిపురం, గోపి తండ, ముడుసు గడ్డలో దాదాపు ఏడువేల జనాభా ఉంది. గ్రామాలలో ప్రతినెల 1400మందికి ఆసరా పెన్షన్లు, వెయ్యి మంది వరకు ఉపాధి హామీ డబ్బుల పంపిణీకి సంబంధించి గూడూరు పోస్టాఫీస్ ఒక్కటే కావడంతో ప్రతి నెల డబ్బుల పంపిణీకి బ్రాంచ్ పోస్ట్ మాస్టర్ ఒకరే కావడంతో లబ్ధిదారులు చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్న పరిస్థితి నెలకొంది. గతంలో పోస్టుమాస్టర్‌తో పాటు ఉత్తరాల బట్వాడ కొరకు అదనపు ఉద్యోగి ఉండేది. పోస్టాఫీస్ ద్వారా డబ్బుల పంపిణీ లేని రోజులలోనే అదనపు ఉద్యోగి ఉన్న కాలంలో, ప్రస్తుతం పోస్టాఫీస్‌పై డబ్బుల పంపిణీ అదనపు పని భారం ఉండడం వల్ల గతంలో ఉన్న అదనపు ఉద్యోగాన్ని తొలగించడంతో బ్రాంచ్ పోస్ట్‌మాస్టర్‌పై పనిభారం పడుతుందని ప్రజలు అంటున్నారు. ఇది గాక చుట్టూ ఉన్న గ్రామపంచాయతీలు గాని శివారు గ్రామాలు కూడా రెండు నుంచి నాలుగు కిలోమీటర్ల దూరంలో ఉండడం వల్ల పోస్టాఫీస్ పని కొరకు రోజుల కొద్దీ తిరిగిన సందర్భాలు ఉన్నాయని వారు అంటున్నారు. పోస్టాఫీస్ ఉన్నతాధికారులు అదనపు ఉద్యోగిని నియమించాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.

### వెంటనే అదనపు సిబ్బందిని నియమించాలి : బెల్లి సంపత్, సీపీఎం గ్రామ శాఖ కార్యదర్శి, గూడూరు



గూడూరు పోస్ట్ ఆఫీస్ పోస్టాఫీస్ కింద ఐదు గ్రామపంచాయతీలతో పాటు శివారు గ్రామాలు ఉన్నందున అదనంగా తగినంత సిబ్బందిని నియమించాలి. పెన్షన్, ఉపాధి కూలీలు చెల్లించేందుకు ఇబ్బందులు ఎదురవుతున్నాయి.



### పని భారం పెరిగింది : చెరిపల్లి అశోక్, గూడూరు, సామాజికవేత్త



గతంలో పోస్ట్ ఆఫీస్ ద్వారా కేవలం ఉత్తరాల బట్వావాడ, మనీ ఆర్డర్, మనీ సేవింగ్ ఖాతాలు మాత్రమే ఉండేది. ఇప్పుడు ఉపాధి హామీ పథకం డబ్బులు ఆసరా పెన్షన్లు వంటి పనిభారం పెరగడం వల్ల అదనపు సిబ్బంది నియామకం ఎంతైనా అవసరం ఉంది.

# అమ్మకానికి పట్టభద్రులు..!


- ఎగబడి కొంటున్న పార్టీలు..
- ఓటు కొనేందుకు హస్తం మెలిక
- ఓటుకు రూ.500 పంచిన పువ్వుల పార్టీలు
- ఎమ్మెల్సీ ఎన్నికలపై సర్వత్రా ఉత్కంఠ

నవతెలంగాణ-మహబూబాబాద్

విద్యావంతులు మేధావులు పట్టబద్రులు ఓటు హక్కు ఉన్న ఎమ్మెల్సీ ఎన్నికలు ఉత్కంఠగా మారాయి. రేపు సోమవారం జరగనున్న ఎమ్మెల్సీ ఎన్నికలలో ఓటు వేయడానికి విద్యావంతులు సిద్ధమవుతున్నారు ఎన్నికలు ప్రజల్లో ఆసక్తిని రేకెత్తిస్తున్నాయి. కొంతమంది విద్యావంతులు తమ ఓటును అమ్ముకోవడానికి రాజకీయ నాయకులు ఇండ్ల చుట్టూ తిరగడం హాస్యాస్పదంగా మారింది. ఎమ్మెల్సీ ఎన్నికల్లో 52 మంది అభ్యర్థులు పోటీ ఉండగా మొదటి ప్రాధాన్యతకు ఎవరికి దక్కుతుందో అని ద్వితీయ ప్రాధాన్యతలో ఎవరు ఉంటారు అనేది కొంత ఆసక్తిగా మారింది. సమాజంలో అన్ని తెలిసిన మేధావులు విద్యావంతులు డాక్టర్లు న్యాయవాదులు ఉపాధ్యాయులు ఉద్యోగులు ఎవరికి ఓటు వేస్తారు అనేది ప్రజలు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. సుదూర ప్రాంతాలలో ఉద్యోగాలలో ఉన్న పట్టభద్రులు సాఫ్ట్వేర్లు మానుకోటకు వచ్చి ఓటువేస్తారా..?అనేది కూడా సందిగ్ధంగా మారింది ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా ప్రభుత్వం కూడా సెలవు ప్రకటించింది ఆ సెలవును వినియోగం చేసుకొని ఉద్యోగ ఉపాధ్యాయులు ఓటు వేస్తారా..? లేక తమ సొంత పనులు చూసుకుంటారా..? అనేది తేలాల్సి ఉంది.

### నోట్ల పంపిణీలో హస్తం మెలిక...

ఎమ్మెల్సీ ఓట్లకు నోట్లను పంపిణీ చేయడంలో హస్తం మెలిక పెట్టినట్టుగా ప్రచారం జరుగుతుంది. పార్లమెంట్ అసెంబ్లీ ఎన్నికలలో అభ్యర్థుల నుంచి డబ్బులు తీసుకున్న ద్వితీయ శ్రేణి నాయకులు, కార్యకర్తలు డబ్బులు పూర్తిగా పెంచకుండా నొక్కేసినట్లుగా ప్రచారంలో ఉంది. ఒక పోలింగ్ బూత్ కేంద్రంగా ఓటర్ల పేర్లు వరుస సంఖ్యలను రాసుకొని డబ్బులు ఇవ్వడం ఆనవాయితీగా వస్తుంది. ఇదే క్రమంలో గత అసెంబ్లీ పార్లమెంటు ఎన్నికల్లో కొద్దిమంది రాజకీయ నాయకులు ఇతర ప్రాంతాల్లో ఉన్న తమ కుటుంబ సభ్యులు బంధువులు పేర్లను రాసుకొని డబ్బులు కాజేసీనట్లుగా అధిష్టానానికి ఫిర్యాదులు ఉన్నాయి. ఈ క్రమంలో ఖద్దరు నాయకులు స్థానికంగా ఉన్న పట్టభద్రులకు మాత్రమే డబ్బులు చేతిలో పెట్టారు. రేపు ఎన్నికల సందర్భంగా పోలింగ్ కేంద్రానికి వచ్చినప్పుడు మనిషి కనిపించినప్పుడు మాత్రమే డబ్బులు ఇస్తామని కరాకండిగా చెబుతున్నారు. దీంతో ఓటు హక్కు ఉన్న తమ కుటుంబ సభ్యుల డబ్బుల ఇవ్వకపోవడంతో ప్రజలు రాజకీయ నాయకులను శాపనార్థాలు పెడుతున్నారు.




### ఓటుకు రూ.500 పంచిన కాషాయం, పింకీలు...

మహబూబాబాద్ జిల్లాలో కాషాయం పార్టీ పింకీ పార్టీలు ఓటుకు 500 రూపాయలు చొప్పున పంపిణీ చేసినట్లుగా ప్రచారం జరుగుతుంది. ప్రచారంలో వెనకంగా ఉండడంతో ఎలాగైనా ఈసారి గెలుపొందాలని పువ్వుల పార్టీలు ఓటర్లకు ముందస్తుగానే విద్యావంతులకు ఓట్లు పంపిణీ చేసేశారు. కాంగ్రెస్ గాలి వీస్తుందని అధికారంలో ఉన్నామని ప్రజలను ఆశల పల్లకిలో ఊరేగించామని ఎలాగైనా ఓటు తమకే పడుతుందని హస్తం పార్టీ నాయకులు ధీమాగా ఉన్నారు.

### సంఘంలో సేవారంగంలో ఓట్లకు విందులు...

సమాజంలో సేవారంగంలో ఉన్న పట్టభద్రుల విద్యావంతుల మేధావుల ఓటర్లకు వివిధ రాజకీయ పార్టీలు విందులు ఏర్పాటు చేసినట్లుగా ప్రచారం జరుగుతుంది. పట్టణం శివారులో ఉన్న ఒక కళ్యాణ వేదికలో సంఘాల వారీగా విందులు ఏర్పాటు చేసినట్లుగా ప్రచారం జరుగుతుంది. సమాజంలో ఉన్న రంగంలో ఉన్న వారు కూడా విందులకు హాజరు కావడం హాస్యాస్పదం.

కొంతమంది ఉద్యోగులు ఉపాధ్యాయులకు వేరు వేరుగా మాల్ మసాలా విందులు ఏర్పాటు చేసినట్లుగా తెలుస్తుంది. విద్యా రంగంలో ఉన్నత రంగంలో ఉన్న కొంత మంది కక్కుర్తిగా విందులకు హాజరు కావడం తన ఓట్లను అమ్మకానికి ఏ కరువు పెట్టడం ప్రజలలో చీత్కారానికి గురవుతున్నారు.

## మల్లన్న గెలుపుకు సీపీఎం శ్రేణులు కృషి చేయాలి



నవతెలంగాణ-గార్ల

నేడు జరగనున్న ఖమ్మం, నల్గొండ, వరంగల్ జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలలో కాంగ్రెస్ అభ్యర్థి తీన్మార్ మల్లన్న గెలుపునకు సీపీఎం శ్రేణులు, పార్టీకి చెందిన పట్టభద్రులైన ఓటర్లు కృషి చేయాలని సీపీఎం మండల కార్యదర్శి కందునూరి శ్రీనివాస్ ఆదివారం ఒక ప్రకటనలో పిలుపు నిచ్చారు. దశాబ్దా కాలం పాటు నిరుద్యోగులను అన్ని రకాలుగా మోసం చేసిన బీజేపీ, బీఆర్ఎస్‌లకు బుద్ధి చెప్పే అవకాశం నిరుద్యోగులకు ఎమ్మెల్సీ ఎన్నికల ద్వారా లభించిందని విద్యావంతులైన నిరుద్యోగులు, ఉద్యోగులు ఎమ్మెల్సీ ఎన్నికలలో బీజేపీ, బీఆర్ఎస్‌లను చిత్తుగా ఓడించి కాంగ్రెస్ అభ్యర్థి మల్లన్నను గెలిపించాలని కోరారు. మల్లన్న గెలుపునకు మండలంలోని సీపీఎం పార్టీ శాఖల పరిధిలోని స్థానిక కాంగ్రెస్ నాయకులతో కలిసి ఎమ్మెల్సీ అభ్యర్థి మల్లన్నకు మొదటి ప్రాధాన్యత ఓట్లు వేసి అధిక మెజార్టీతో గెలిచేందుకు కృషి చేయాలని కోరారు.

## సమస్యను పరిష్కరించాలని కార్యదర్శికి వినతి



నవతెలంగాణ-ఇనుగుర్తి

మండల కేంద్రంలోని నెక్కొండ రోడ్డు వైపు నాలుగవ వార్డులో గతంలో వర్షం నీరు పోవడానికి కందకం ఉండేదని కొత్త ఇండ్ల నిర్మాణం చేపట్టడంతో కందకం పూడి పోయిందని, గత సంవత్సరం వర్షపు నీరు ఇండ్లలోకి చేరి అనారోగ్యం పాలైనామని, ఈసారైనా నీరు నిల్వ లేకుండా కందకం తీసి వర్షం నీరు పోయే విధంగా చేయాలని గ్రామ పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో గంజి సురేందర్ రెడ్డి, సుంకరి శివ, సుంకరి రజిన్, నాగెల్లి మురళి, కొనుకటి మహేందర్, దుంపల రాజయ్య, ముస్కు మహేందర్, నాగెల్లి సందీప్ తదితరులు పాల్గొన్నారు.



## ఎమ్మెల్సీ ఎన్నికలకు డివిజన్‌లో ఏర్పాట్లు పూర్తి

- ఎన్నికల రిటర్నింగ్ అధికారి, ఆర్డీఓ నరసింహారావు

నవతెలంగాణ-తొర్రూరు

నేడు జరగబోయే వరంగల్-నల్గొండ-ఖమ్మం ఎమ్మెల్సీ పట్టబద్రుల ఉప ఎన్నికకు తొర్రూరు డివిజన్‌లో ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఎన్నికల రిటర్నింగ్ అధికారి,స్థానిక ఆర్డిఓ నరసింహారావు తెలిపారు.డివిజన్ పరిధిలోని ఏడు మండలాల్లో 14,638 మంది పట్టభద్రులు తమ ఓటుహక్కు వినియోగించుకునేందుకు 15పోలింగ్ స్టేషన్లను ఏర్పాటు చేసినట్లు తెలిపారు.చిన్నగూడూరు జిల్లా పరిషత్ హై స్కూల్లో ఒకటి, దంతాలపల్లి జిల్లా పరిషత్ హై స్కూల్‌లో ఒకటి, మరిపెడ జిల్లా పరిషత్ హై స్కూల్‌లో 4, నరసింహులపేట జిల్లా పరిషత్ హై స్కూల్‌లో 2, నెల్లికుదురు జిల్లా పరిషత్ హై స్కూల్‌లో 2, పెద్ద వంగర జిల్లా పరిషత్ హై స్కూల్ ఒకటి, తొర్రూరు జిల్లా పరిషత్ హై స్కూల్లో 4 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశామని, ఉదయం 8గంటల నుండి సాయంత్రం నాలుగు గంటల వరకు పట్టభద్రులు తమ ఓటుహక్కు వినియోగించుకోవచ్చు అన్నారు. మొత్తం మూడురూట్లు ఏర్పాటు చేశామన్నారు. ఎన్నికలు నిర్వహించేందుకు 16 మంది పోలింగ్ అధికారులు, 18 మంది అసిస్టెంట్ పోలింగ్ అధికారులు, 40 మంది ఓపిఓలు,18 మంది ఎంవోలు ఎన్నికల విధులు నిర్వహిస్తున్నారని తెలిపారు. ఏలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా గట్టి పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశామన్నారు.



## ఆదివాసీ సదస్సును జయప్రదం చేయండి

- ఆదివాసీ ఫోరం జాతీయ కన్వీనర్ ముక్తి సత్యం

నవతెలంగాణ-బయ్యారం

జూన్ 9న జరుగు ఆదివాసీ రాష్ట్ర సదస్సును జయప్రదం చేయాలని ఆదివాసీ రాష్ట్ర జాతీయ కన్వీనర్ ముక్తి సత్యం పిలుపు నిచ్చారు. ఆదివారం మండలంలోని లక్ష్మీపురంలో జిల్లా స్థాయి ఆదివాసీ సదస్సు ఆదివాసీ సంఘం నాయకులు పూనెం బిక్షం, మోకాళ్ళ రమేష్ పోషాలు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సదస్సులో ముక్తి సత్యం పాల్గొని మాట్లాడుతూ ఆదివాసీలు అనేక సంవత్సరాల నుండి రకరకాల దోపిడికి వివక్షతకు అవమానాలకు, అణిచివేతకు గురి అవుతున్నారని, తమ హక్కుల రక్షణ కోసం అనేక సంవత్సరాలు పోరాడిన ఫలితంగా అనేక చట్టాలు ఏర్పడినాయని తెలిపారు. వాటిని నేటి కేంద్ర ప్రభుత్వం హరించి వేయడానికి, రద్దు చేయడానికి తీవ్రమైనటువంటి ప్రయత్నాలను కొనసాగిస్తుందని విమర్శించారు.ఏజెన్సీ ప్రాంత ఖనిజ సంపదను బహుళజాతి సంస్థలకు కట్టబెట్టడానికి వారి సంపదను దోచుకపోవడానికి ప్రయత్నాలు చేస్తుందని, ఆదివాసీ మహిళలపట్ల అసభ్యంగా ప్రవర్తిస్తూ అవమానాలకు గురి చేస్తూ తప్పుడు కేసులు బనాయిస్తూ వారి భూములలోనే వారినే పరాయి వారీగా చిత్రీకరిస్తూ బయటకు వెళ్లగొడుతున్నారని, వందలాది ఆదివాసీ గ్రామాలను ఖాళీ చేయించడానికి కుట్రలు పన్నుతూ 15 లక్షల మంది ఆదివాసీలను తమ గ్రామాల నుండి వెళ్లగొట్టడానికి కుట్రలు జరుగుతున్నాయని అన్నారు.ఆదివాసీలు తమహక్కుల రక్షణ కోసం తాము సాధించుకున్న విజయాలను కాపాడుకోవడానికి సంఘటితంగా ఐక్యంగా ఐక్యమై నేడు పోరాడవలసిన అవసరం ఎంతైనా ఉందని దీనిలో భాగంగా జూన్ 9న రాష్ట్ర సదస్సు కొత్తగూడెం జిల్లా కేంద్రంలో నిర్వహించడం జరుగుతుందని ఈ సదస్సులో వేలాదిగా ఆదివాసీలు పాల్గొని విజయవంతం చేయాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆదివాసీ నాయకులు పొడుగు వెంకన్న, బొర్రయ్య, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



## కాంగ్రెస్ నాయకుల పరామర్శ

నవతెలంగాణ-పెద్దవంగర

మండలంలోని కొరిపల్లి గ్రామానికి చెందిన ఎర్ర నీరజ (35) అనారోగ్యంతో బాధపడుతు ఇటీవల మృతి చెందారు. విషయం తెలుసుకున్న కాంగ్రెస్ మండలాధ్యక్షుడు ముద్దసాని సురేష్ పార్టీ నాయకులతో కలిసి ఆదివారం బాధిత కుటుంబాన్ని పరామర్శించి, ఆర్థిక సహాయం అందించారు. మృతిరాలి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపి, ధైర్యం చెప్పారు. ఆపదలో ఉన్న కార్యకర్తలకు అన్ని విధాల అండగా ఉంటామని పేర్కొన్నారు. ఆయన వెంట మండల కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు రంగు మురళి గౌడ్, గ్రామ పార్టీ అధ్యక్షుడు దుర్శోజు సతీష్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎర్ర ఉపేందర్, మాజీ ఉపసర్పంచ్ వీరారెడ్డి, బూత్ కన్వీనర్ ఎర్ర యాదగిరి, ఎర్ర వెంకన్న, చిలుక ఉప్పలయ్య, ఎర్ర నర్సయ్య, ఎండీ జలాలుద్దీన్, నరేష్, రవి, అనిల్, మహేష్, తదితరులు ఉన్నారు.

## కాంగ్రెస్ గ్రామాధ్యక్షుడికి యాదవరెడ్డి పరామర్శ

నవతెలంగాణ-నెల్లికుదురు

మండలంలోని వావిలాల గ్రామ కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు నల్లమాస బిక్షపతికి ప్రమాదవశాత్తుతో కాలు విరగడంతో కార్యకర్తలతో వెళ్లి శనివారం రాత్రి మహబూబాబాద్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎదల యాదవ రెడ్డి పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి వావిలాల గ్రామంలో బిక్షపతి ఎంతగానో కృషి చేస్తున్నాడని అన్నారు. ఆయన తొందరగా కోలుకోవాలని కోరారు. కాంగ్రెస్ కార్యకర్తలకు ఏ ఆపద వచ్చిన కంటికి రెప్పలా కాపాడుకుంటానని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు నలమాస శ్రీనివాస్, చిర్ర బుచ్చిరెడ్డి, బొల్లెపల్లి సతీష్, చిర్రా వెంకటరెడ్డి, తవిశెట్టి రాకేష్, తవిశెట్టి ప్రవీణ్, ఆనంద్, ఝాటోత్ వీరన్న, వాంకుడోత్ బిక్ష, గోగుల మల్లయ్య, గోగుల అశోక్ తదితరులు పాల్గొన్నారు.



# ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్‌కు ఏర్పాట్లు పూర్తి

- జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్

నవతెలంగాణ-మహబూబాబాద్

నల్గొండ ఖమ్మం, వరంగల్ పట్టభద్రుల నియోజక వర్గాల ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ నేడు నిర్వహించుటకు అన్ని ఏర్పాట్లు చేసినట్లు జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ పేర్కొన్నారు. నేడు పోలింగ్ ఉదయం 8 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు కొనసాగుతుందని కలెక్టర్ అన్నారు. జిల్లాలోని పట్టభద్రుల ఓటర్లు వారిఓటునుసద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు పోలింగ్ కేంద్రాల వద్ద ఎలా ఓటు వేయాలనే సమాచారాన్ని తెలిపే బ్యానర్‌ను ఏర్పాటు చేయడం జరిగిందని, ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు ప్రత్యేకమైన పెన్నును ఉపయోగించి ఓటు వేయవలసిందిగా ఎన్నికల కమిషన్ ఆదేశాలు కలవని ప్రతి ఒక్క పట్టభద్రుల ఎన్నికల నిబంధనలు పాటిస్తూ ఓటు వేయవలసిందిగా పట్టభద్రుల ఓటర్లకు సూచించారు. ఆదివారం ఫాతిమా హైస్కూల్ మహబూబాబాద్‌లో ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూషన్ సెంటర్ ను జిల్లా ఎన్నికల అధికారి అద్వైత్ కుమార్ సింగ్, అదనపు కలెక్టర్లు లోకల్ బాడీ, రెవెన్యూ లెనిన్ వత్సల్ టోప్పో, డేవిడ్‌ల పర్యవేక్షణలో పోలింగ్ బ్యాలెట్ బాక్స్‌లను డిస్ట్రిబ్యూషన్ సెంటర్ల నుండి పోలింగ్ కేంద్రాలకు తరలించడం జరిగిందని అన్నారు. జిల్లాలో 18మండల కేంద్రాలలో 36 పోలింగ్ కేంద్రాలకు డివిజన్ కేంద్రాలైన మహబూబాబాద్‌లోని ఫాతిమా హైస్కూల్, తొర్రూరులోని జిల్లా పరిషత్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో డిస్ట్రిబ్యూషన్ సెంటర్ల ద్వారా పోలింగ్ కేంద్రాలకు పంపిణీ ఏర్పాట్లు పూర్తి అయ్యాయని కలెక్టర్ అన్నారు. 8 రూట్లలో 8 మంది సెక్టోరియల్ అధికారులను నియమించడం జరిగిందని, 39 మంది ప్రిసైడింగ్ అధికారులు, ఏపీవోలు, ఓపిఓలు 137 మంది పోలింగ్ అధికారులు, 40 మంది మైక్రో అబ్జర్వర్లను నియమించడం జరిగిందని, డిస్ట్రిబ్యూషన్ సెంటర్ల ద్వారా పోలింగ్ స్టేషన్లు వారీగా పోలింగు మెటీరియల్స్‌తో సహా పోలింగ్ బ్యాలెట్ బాక్సులను పోలీస్ బందోబస్తుతో పోలింగ్ అధికారులకు కేటాయించిన పోలింగ్ కేంద్రాలకు తరలించడం జరిగిందని జిల్లా ఎన్నికల అధికారి పేర్కొన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికలలో మొత్తం ఓటర్లు 34,933 కాగా అందులో 22,948 పురుషులుగాను 11,985 స్త్రీలుగా ఉన్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డిఓ అలివేలు, మహబూబాబాద్ తహసీల్దార్ భగవాన్ రెడ్డి, పోలింగ్ అధికారులు రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.





# ఫీజు నియంత్రణ చట్టం తేవాలి

- ప్రైవేటు, కార్పోరేట్ విద్యాసంస్థల దోపిడీ ఆపాలి
- ఎస్ఎఫ్ఐ జిల్లా కన్వీనర్ పట్ల మధు

నవతెలంగాణ-మహబూబాబాద్



ప్రైవేటు కార్పొరేట్ విద్యాసంస్థల దోపిడి అరికట్టేందుకు ఫీజుల నియంత్రణ చట్టం చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కన్వీనర్ పట్ల మధు డిమాండ్ చేశారు. ఆదివారం భారత విద్యార్థి ఫెడరేషన్ మహబూబాబాద్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో అదివారం పెరుమాండ్ల జగన్నాథం భవన్‌లో తెలంగాణ రాష్ట్రంలో ఫీజుల నియంత్రణ చట్టం-ఆవశ్యకత అనే అంశంపై రౌండ్‌టేబుల్ సమావేశం ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకుడు గుగులోత్ సూర్య ప్రకాశ్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కన్వీనర్ పట్ల మధు మాట్లాడుతూ పాఠశాల ఫీజుల నియంత్రణకు క్రమబద్ధమైన విధానాన్ని తీసుకురావాలని, అందరికీ నాణ్యమైన విద్య అందుబాటులో ఉండేలా చూడటం లక్ష్యంగా పాఠశాల ఫీజు నియంత్రణ కమిటీని ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. కొన్ని పాఠశాలలు ప్రతి విద్యాసంవత్సరంలో 10 నుండి 30 శాతం వరకు ఫీజులను పెంచుతున్నాయని, ప్రైవేట్ పాఠశాలల్లో పెరుగుతున్న విద్యా ఖర్చులను ఎదుర్కొంటున్న తల్లిదండ్రులపై ఆర్థిక భారాన్ని తగ్గించడం దీని ప్రధాన లక్ష్యంగా ఉండాలని అన్నారు. ప్రొఫెషనల్ కోర్సులకు సంబంధించి తెలంగాణ అడ్మిషన్ అండ్ ఫీజు రెగ్యులేటరీ కమిటీ (టీఏఎఫ్ఆర్‌సీ) తరహాలో ప్రైవేట్ పాఠశాలల్లో ఫీజుల పర్యవేక్షణ, నియంత్రణ కమిటీ వేయాలన్నారు. పాఠశాల ఫీజు నియంత్రణ కమిటీని ఏర్పాటు చేయడం వల్ల తల్లిదండ్రులకు ఎంతో కొంత ఉపశమనం కలుగుతుందని, తెలంగాణ వ్యాప్తంగా ఉన్న ప్రైవేట్ పాఠశాలల్లో మరింత పారదర్శకంగా, న్యాయబద్ధంగా ఫీజులు ఉండేలా చూడాలని కోరారు. దేశం వ్యాప్తంగా 15 రాష్ట్రాల్లో ఫీజుల నియంత్రణ చట్టం అమల్లో ఉందని అన్నారు. ఎల్‌కెజీ ఫీజులు 50 వేల నుండి లక్ష రూపాయల దాకా ఉన్నాయని, ఇంటర్నేషనల్ పాఠశాలల పేరుతో నర్సరీ చదివే విద్యార్థుల నుండి 4 లక్షల రూపాయలు వసూళ్లు చేస్తున్నారన్నారు. రాష్ట్రంలోని అన్ని ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలల్లో ఫీజులు నియంత్రణలో ఉండేటట్లు విద్యాశాఖ అధికారులు చర్యలు తీసుకోవాలని సమావేశంలో పాల్గొన్న విద్యార్థి సంఘాలు, తల్లిదండ్రులు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి అలువాల వీరయ్య, రైతు సంఘం భాద్యులు గునిగంటి రాజన్న, సీఐటీయూ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఆకుల రాజు, కుంట ఉపేందర్, కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి దుడ్డెల రామూర్తి, కేజీకేఎస్ నాయకులు గునిగంటి మోహన్, పీడీఎస్‌యూ జిల్లా కార్యదర్శి బోనగిరి మధు, వీజేఎస్ జిల్లా కన్వీనర్ ఇరుగు మనోజ్, ఏఐఎస్ఎఫ్ నాయకులు వెంకటేష్, ఎస్ఎఫ్ఐ నాయకులు సింహాద్రి, వీరేందర్, విద్యార్థి సంఘాల నాయకులు పాల్గొన్నారు.



## పోలింగ్ కేంద్రాలను సందర్శించిన సీఐ హథిరాం

నవతెలంగాణ-చిన్న గూడూరు

మండల కేంద్రంలో నేడు జరగనున్న శాసనమండలి ఎన్నికల ఓటింగ్ కేంద్రాలను ఆదివారం స్థానిక ఎస్సై ఝాన్సీతో కలిసి మరిపెడ సిఐ హథిరాం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా తగు చర్యలు తీసుకోవాలని పోలీస్ సిబ్బందికి సూచించారు. ఈ పరిశీలనలో పోలీస్ సిబ్బంది రేఖ్యా నాయక్, సోమన్న తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం

నవతెలంగాణ-ఇనుగుర్తి

మండల కేంద్రంలోని జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన 1984-85లో పదవ తరగతి పూర్వ విద్యార్థులు 40 ఏళ్ల తర్వాత ఆదివారం మొదటి సారిగా కలుసుకున్నారు. సుమారు 45 మంది పూర్వ విద్యార్థులు తమ కుటుంబ సభ్యులతో కలిసి వచ్చి ఆప్యాయ పలకరింపులతో సరదాగా గడిపారు. కుటుంబ సభ్యులకు ఒకరినొకరు పరిచయాలు చేసుకున్నారు. అనంతరం పాఠశాలలో తమకు విద్య నేర్పిన తెలుగు పండితులు పంజాల సత్తయ్యను ఘనంగా సన్మానించారు. అనంతరం అందరూ కలిసి సహపంక్తి భోజనం చేసి తమ జ్ఞాపకాలను పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో పోలోజు వెంకటేశ్వర్లు, ఓద్దిరాజు ప్రవీణ్ కుమార్, దీకొండ వెంకన్న, వెంకట రెడ్డి, రంఘనాథచార్యులు, ఉమగాని రవీందర్, దేవేందర్, వెంకన్న, ఉప్పలయ్య ,పురుషోత్తం రెడ్డి, సత్యనారాయణ, అనిత, గీత, సునీత, భాగ్యమ్మ, సంధ్యారాణి, పుష్ప, మంగతారు తదితరులు పాల్గొన్నారు.

## బల్దియాలో ప్రజావాణి కార్యక్రమం రద్దు

- జీడబ్ల్యూఎంసీ కమిషనర్ అశ్విని తానాజీ వాకడే

నవతెలంగాణ-వరంగల్

బల్దియా ప్రధాన కార్యాలయంలో నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేస్తున్నట్లు కమిషనర్ అశ్విని తానాజీ వాకడే నేడు ఒక ప్రకటనలో తెలిపారు. పట్టభద్రుల ఉపఎన్నికలో అధికారులు, సిబ్బంది నిమగ్నమై ఉన్నందున కార్యక్రమాన్ని రద్దు చేస్తున్నట్లు, ఈ విషయాన్ని గమనించి నగర ప్రజలు ఫిర్యాదులు ఇచ్చుటకు కార్యాలయానికి రావద్దని కమిషనర్ నగర ప్రజలను కోరారు.

## కలెక్టరేట్‌లో ప్రజావాణి కార్యక్రమం రద్దు

- జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య

నవతెలంగాణ-వరంగల్

వరంగల్ కలెక్టరేట్ సమావేశ మందిరంలో జరిగే ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య నేడు ఒక ప్రకటనలో తెలిపారు. వరంగల్, ఖమ్మం, నల్గొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నికల పోలింగ్ విధులలో అధికారులు, సిబ్బంది నిమగ్నమై ఉన్నందున రద్దు చేస్తున్నట్లు, ఈ విషయాన్ని గమనించి జిల్లా నుండి ప్రజలు ఫిర్యాదులు ఇచ్చుటకు కలెక్టరేట్ కార్యాలయానికి రాకూడదని కలెక్టర్ ఆ ప్రకటనలో కోరారు.

## హార్డ్‌వేర్ ప్లంబింగ్ షాపు ప్రారంభోత్సవం

నవతెలంగాణ-ఎన్జీవోస్ కాలనీ

కాజీపేట మండలం కడిపికొండ గ్రామానికి చెందిన అభిరామ్ నూతనంగా హార్డ్‌వేర్ ప్లంబింగ్ షాపును ఏర్పాటు చేసుకోగా ముఖ్యఅతిథిగా ఆయిల్ సీడ్స్ గ్రోవర్స్ రాష్ట్ర చైర్మన్ జంగా రాఘవరెడ్డి హాజరై ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గ్రామంలో పవన్‌ట్రేడర్స్ హార్డ్వేర్ ప్లంబింగ్ షాపును ప్రజలు ఆదరించాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ తొట్ల రాజు యాదవ్, మాజీ పిఏసిఎస్ వైస్ చైర్మన్ గంగుల శ్రీనివాస్‌రెడ్డి,నాయకులు రాజారపు స్వామి, కట్కూరి రమేష్, సదానందం, ఆకారపు శివాజీ, విజయ్, రాము, బస్కే ప్రణయ్, రవి, ప్రదీప్, సాయి ప్రేమ్ రెడ్డి, అభిరామ్, సతీష్, సునీల్ ప్రశాంత్ పాల్గొన్నారు.



# రాత్రికి రాత్రే 'బెల్ట్'కు మద్యం..!

- బెల్ట్‌కు ఫుల్.. వైన్స్‌కు నిల్
- కిరాణా దుకాణాల్లో జోరుగా అమ్మకాలు
- బెల్ట్ కోసం ప్రత్యేక కౌంటర్ తో విక్రయం
- చిన్న గొడవకు డిపాజిట్ దాకా పంచాయతీ
- ఎన్నికల కోడ్ బేఖాతర్ - జాడ లేని తనిఖీలు
- మాముళ్ల మత్తులో చోద్యం చూస్తున్న ఎక్సైజ్ శాఖ



నవతెలంగాణ-పెద్దవంగర

పెద్దవంగర మండలంలో బెల్టుషాపుల నిర్వహణ జోరుగా కొనసాగుతుంది. అర్ధరాత్రి ఐనా మద్యం అమ్మకాలు మాత్రం ఆగడం లేదు. నడిరోడ్డు పైనే బెల్ట్ షాప్‌లు దర్శనం ఇస్తున్నాయి. మండలంలో అనుమతి పొందిన ఏకైక వైన్స్ దుకాణం నుంచే వందల సంఖ్యలో మద్యం బాటిళ్లు, బీర్లు బెల్టు షాపులకు రాత్రికి రాత్రే తరలిస్తున్నట్లు సమాచారం. సంబంధిత ఎక్సైజ్ శాఖ కనుసన్నల్లోనే బెల్టు షాపుల నిర్వహణ జరుగుతుందని విమర్శలు సర్వత్రా గట్టిగానే వినిపిస్తున్నాయి. వైన్స్‌కు నిల్, బెల్ట్‌కు ఫుల్ మద్యం అందుబాటులో ఉండడంతో ఎక్కడ పడితే అక్కడ తాగినోళ్లకు తాగినంత.. అన్నట్లుగా తయారైంది మండలంలో బెల్ట్ షాపుల పరిస్థితి.

### కిరాణా దుకాణాల్లో జోరుగా...

మండల పరిధిలోని గ్రామాలు, తండాల్లోని పలు కిరాణా దుకాణాల్లో పోలీసుల అండతో బెల్టుషాపులు నడుస్తున్నట్లు సమాచారం. ఏ సందులో చూసినా బెల్టు షాపులు పుట్టగొడుగుల్లా వెలుస్తున్నాయి. వైన్స్ షాపుల నుంచి మద్యాన్ని నేరుగా ఆటోలు, ప్రత్యేక వాహనాల్లో తరలిస్తూ వ్యాపారం చేస్తున్నారు. పదుల సంఖ్యలో ఊరూరా, కాలనీల్లో బెల్టు దుకాణాలు మండలంలో మొత్తం సుమారు 80 లోపు ఉన్నాయి. దీంతో మండలంలో బెల్ట్ వ్యాపారుల హవా జోరుగా సాగుతుంది. లైసెన్స్ ఉన్న వైన్స్‌షాపులో లభించని కేఎఫ్ లైట్ బీర్లు, చీప్ లిక్కర్ మొదలుకొని టాప్ బ్రాండ్ల మద్యం సైతం బెల్ట్ షాపులో తెల్లవారు జామున 5 గంటల నుండి అర్ధరాత్రి వరకు విక్రయిస్తున్నారు.

### చిన్న గొడవకు డిపాజిట్ దాకా పంచాయతీ

గ్రామాల్లోని బెల్ట్ షాపుల్లో దాదాపు అన్ని రకాల మద్యం ఫుల్‌గా అందుబాటులో ఉంది. దీంతో రోజు కూలీ పనులు చేసుకునే నిరుపేదలు బెల్టు షాపులకు అలవాటుపడి కూలీ పనులకు సైతం పోకుండా నిత్యం కాలనీల్లో మద్యం మత్తులో సంబంధం లేని విషయాలకు గొడవలకు దిగుతున్నారు. ఈ గొడవ పరిష్కారానికి పెద్ద మనుషులను ఆశ్రయిస్తూ, డిపాజిట్ పెట్టాల్సిన దుస్థితి ఏర్పడిందని వాపోతున్నారు. మండలంలో ఒక్కటే వైన్స్ షాపు ఉండడంతో నిర్వాహకులు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారు. బెల్ట్ షాపులకు విక్రయాల కోసం ప్రత్యేక కౌంటర్ ఏర్పాటు చేయడం కొసమెరుపు. అంతే కాదు స్టిక్కర్ పేరుతో మద్యం బాటిల్ పై ఎమ్మార్పీ రేటు కంటే రూ.20 నుంచి 50 వరకు అదనంగా బెల్ట్ షాపులకు విక్రయిస్తూ సొమ్ము చేసుకుంటున్నారు. బెల్ట్ షాప్ నిర్వాహకులు వారు కొనుగోలు చేసిన ధరల కన్నా ఎక్కువ మొత్తాన్ని వసూలు చేస్తూ, మందు బాబుల నడ్డి విరుస్తున్నారు. దీనికి తోడు పలు గ్రామాల్లో మద్యం కల్తీ చేస్తూ ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. దీంతో ప్రజారోగ్యానికి చిల్లు పడుతుందని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రజల కళ్ళ ముందు, అధికారుల ముందు దర్జాగా బెల్ట్ షాప్‌లు నిర్వహిస్తున్న అబ్కారీ శాఖ అధికారులలో చిన్నపాటి చలనం కూడా లేదని స్థానిక ప్రజలు మండిపడుతున్నారు.

### మాముళ్ల మత్తులో చోద్యం చూస్తున్న ఎక్సైజ్ శాఖ

మండలంలో ఈ దందా సంగతి తెలిసినా సంబంధిత అధికారులు చోద్యం చూస్తున్నారని తెలుస్తోంది. ఎలక్షన్ కోడ్ అమలులో ఉన్న కూడా బెల్ట్ షాపులపై తనిఖీలు చేపట్టలేదని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. అంతేకాకుండా కొందరు సిబ్బందికి ప్రత్యేకంగా వారం, నెలకు చొప్పున ముడుపులు అందుతుండడంతో ఏదైన ఫిర్యాదు రాగానే బెల్టు నిర్వాహకులకు సమాచారం అందించి, తనిఖీల విషయాలను చేరవేస్తున్నారని సమాచారం. దీంతో అప్రమత్తం చేస్తూ, బెల్ట్ షాపు నిర్వాహకుల నుండి తనిఖీల్లో ఏమి దొరకకుండా పరస్పర సహకారం అందిస్తున్నారనే వాదనలు సైతం వినిపిస్తున్నాయి. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి 'బెల్ట్ షాపుల నియంత్రణ' కు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

## ఉచితంగా షుగర్, బీపీ పరీక్షలు

నవతెలంగాణ-నెల్లికుదురు



మండలంలోని మేచరాజుపల్లి గ్రామంలో ఉచితంగా పేద ప్రజలకు రక్త పరీక్షలు, షుగర్ పరీక్షలను నిర్వహించినట్లు ఎంపీపీ ఎర్రబెల్లి మాధవి నవీన్ రావు తెలిపారు.ఆదివారం మేచరాజుపల్లి గ్రామవాస్తవ్యులు కీర్తిశేషులు నల్ల పద్మ య్య రాజ్యలక్ష్మి జ్ఞాపకార్థం వారి కుమారుడు నాళ్ల వేణుమాధవ్ గత మార్చి నెలలో ఉచిత మెగా క్యాంపును నిర్వహించి నేడు షుగర్, రక్త పరీక్షలు 300 మందికి ఆ గ్రామ మాజీ సర్పంచ్ వేలిశాల లక్ష్మి దేవేందర్ రావుతో కలిసి నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎంతోమందికి పేదలకు ఉచితంగా మందులను పంపిణీ చేసినట్లు తెలిపారు. ఇటువంటి మంచి కార్యక్రమాన్ని నిర్వహించినందుకు గ్రామస్తులు అభినందించినట్లు తెలిపారు. గ్రామాభివృద్ధి కోసం తనవంతు సహకారం అందించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. గ్రామ అభివృద్ధిలో ప్రతి ఒక్కరు పాలుపంచుకోవాలని అన్నారు. రానున్న రోజుల్లో పేదల అభివృద్ధి కోసం పాటుపడతానని తెలిపారు. ఈ కార్యక్రమంలో దీపక్ ఫార్మసీ నుండి నలుగురు మహిళా టెక్నీషియన్లు, మోహనరావు, ముంజంపల్లి దేవేందర్, మోరపోజు అశోక్, బాదావత్ సురేష్ గ్రామస్తులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
జయశంకర్
ములుగు - భూపాలపల్లి
సోమవారం మే 27, 2024 www.navatelangana.com

## తీన్మార్ మల్లన్నను మెజార్టీతో గెలిపించాలి

**మంత్రి డాక్టర్ సీతక్క**



నవతెలంగాణ-ములుగు

ప్రశ్నించే గొంతుక తీన్మార్ మల్లన్నను రాబోయే పట్టభద్రుల ఎన్నికల్లో భారీ మెజార్టీ తో గెలిపించాలని మంత్రి డాక్టర్ సీతక్క పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా సీతక్క మాట్లాడుతూ ఉమ్మడి వరంగల్, ఖమ్మం, నల్లగొండ జిల్లాలోని పట్ట భద్రులందరు ఈ నేల 27న జరగబోయే ఉమ్మడి వరంగల్ ఖమ్మం నల్లగొండ ఎమ్మెల్సీ ఉప ఎన్నికల్లో ప్రశ్నించే గొంతుక ప్రజల పక్షాన కొట్లాడిన వ్యక్తి తీన్మార్ మల్లన్న కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేస్తున్నాడని అన్నారు. గత ప్రభుత్వం తీన్మార్ మల్లన్న పై అక్రమ కేసులు పెట్టి జైలుకు పంపిన వెన్నుచూపకుండా ప్రజల కోసం నిలబడి కోట్లడిన వ్యక్తి తీన్మార్ మల్లన్న ప్రజల కష్టాలు తెలిసిన వ్యక్తి నిరుద్యోగులు, ఉద్యోగుల పక్షాన కొట్లాడిన వ్యక్తి తీన్మార్ మల్లన్న కు మీ మొదటి ప్రాధాన్యత ఓటు వేసి భారీ మెజార్టీ తో గెలిపించి శాసన మండలికి పంపించాలని పట్టభద్రులకు విజ్ఞప్తి చేశారు.

## ఎమ్మెల్సీ ఎన్నికల ఏర్పాట్లను పరిశీలించిన డీఎస్పీ

నవతెలంగాణ-గణపురం



ఎమ్మెల్సీ ఎన్నికల్లో భాగంగా ఆదివారం భూపాలపల్లి డిఎస్పి అవిరినేని సంపత్ రావు మండల కేంద్రంలోని పోలింగ్ కేంద్రాలను పరిశీలించారు. ఎన్నికల సందర్భంగా పటిష్ట భద్రత ఏర్పాటు చేయాలని ఇలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రశాంతంగా ఎన్నికలు జరిగేలా చర్యలు చేపట్టాలని గణపురం ఎస్ఐ మచ్చా సాంబమూర్తి ని ఆదేశించారు. ఓటర్లకు ఎలాంటి ఇబ్బంది లేకుండా చూడాలని ఎన్నికలు సజావుగా పూర్తయ్యేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని డీఎస్పీ ఈ సందర్భంగా అన్నారు. ఆయన వెంట తహసిల్దార్ మురళీధర్ రావు ఉన్నారు.



## పోలింగ్ విధులను సిబ్బంది కట్టుదిట్టంగా నిర్వహించాలి

**జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారిని ఇలా త్రిపాఠి**

**ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ సామాగ్రి పంపిణీ పూర్తి.**

**డిస్ట్రిబ్యూషన్ కేంద్రాన్ని తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్**

నవతెలంగాణ-ములుగు

వరంగల్ - ఖమ్మం-నల్గొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నికల పోలింగ్ విధులను సిబ్బంది కట్టుదిట్టంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారిని ఇలా త్రిపాఠి అధికారులను సూచించారు. ఆదివారం కలెక్టరేట్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన వరంగల్-ఖమ్మం-నల్గొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నికల పోలింగ్ సామాగ్రి పంపిణీ కోసం డిస్ట్రిబ్యూషన్, రిసెప్షన్ (డిఆర్సి) సెంటర్ ను జిల్లా ఎన్నికల అధికారిని , కలెక్టర్ ఇలా త్రిపాఠి, అదనపు కలెక్టర్ రెవెన్యూ సిహెచ్ మహేందర్ జీ, అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి ఆర్డిఓ సత్యపాల్ రెడ్డి లతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతు డి.ఆర్.సి సెంటర్లో ఎన్నికల విధులు నిర్వహించడానికి వచ్చిన ఏపీవో, పిఓ, ఓపిఓ, మైక్రో అబ్జర్వర్లు, సెక్టోరల్ జోనల్ అధికారులు పోలింగ్‌లో ఎలాంటి తప్పులు జరగకుండా జాగ్రత్తగా విధులు నిర్వర్తించాలని సూచించారు. కలెక్టరేట్‌లో డిస్ట్రిబ్యూషన్, రిసెప్షన్ సెంటర్ ను ఏర్పాటు చేయడం జరిగిందని ఈ సెంటర్లో 5 కౌంటర్లను ఏర్పాటు చేసి 17 పోలింగ్ కేంద్రాలకు సంబంధించిన పోలింగ్ సామాగ్రి 7 రూట్స్ ద్వారా 12 లోకేషన్‌లలో పోలింగ్ కేంద్రాలకు పోలింగ్ సామాగ్రిని తరలించడం జరిగిందని తెలిపారు. ఎన్నికలలో జిల్లాలో 20 మంది పీవోలు , 20 మంది ఏపీవోలు, 40 మంది ఓపివోలు, 20 మంది మైక్రో అబ్జర్వర్లు , ఏడు రూట్లకు గాను తాహసిల్దార్, ఎంపీడీవో స్థాయి అధికారులను ఏడు సెక్టార్ జోనల్ అధికారులు విధులు నిర్వర్తిస్తున్నారని పేర్కొన్నారు. డిస్ట్రిబ్యూషన్ కేంద్రంలో పోలింగ్ సిబ్బందికి పోలింగ్ సామాగ్రి పంపిణీ చేశామని, మెటీరియల్ పరిశీలించుకున్న సిబ్బంది పోలింగ్ కేంద్రాలకు తరలి వెళ్లినట్లు తెలిపారు.52 మంది అభ్యర్థులు బరిలో ఉన్నారని పేపర్ బ్యాలెట్ ఓటింగ్ విధానం అర్థమయ్యే రీతిలో ఓటర్లకు తెలియపరచాలని పేర్కొన్నారు. ఒకరికి ఇచ్చిన ప్రాధాన్యత ఓటు నంబర్ తిరిగి అదే నంబర్ మళ్లీ ఇంకొకరికి ఇవ్వకూడదని అలా ఇస్తే ఆ ఓటు చెల్లుబాటు కాదని తెలిపారు. ప్రతి పోలింగ్ కేంద్రంలో వెబ్ కాస్టింగ్, సిసి కెమెరాలు ద్వారా ఓటింగ్ ప్రక్రియను ప్రత్యక్షంగా పర్యవేక్షణ చేయనున్నట్లు ఆమె తెలిపారు.ప్రతి పోలింగ్ కేంద్రంలో వీల్ చైర్లు అందుబాటులో ఉంచామని అన్నారు. వద్ధులు, దివ్యాంగులు, గర్భిణిలు క్యూలైన్లో వేచి యుండకుండా తక్షణమే ఓటు హక్కు వినియోగించుకునే విధంగా అవకాశం కల్పించాలని అన్నారు. పోలింగ్ ప్రక్రియ. ముగిసిన తదుపరి మెటీరియల్ కలెక్టరేట్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన రిసెప్షన్ కేంద్రంలో చెక్ లిస్ట్ ప్రకారం అందచేయాలని కలెక్టర్ పేర్కొన్నారు. ఫారం 16, పిఓ డైరీ పక్కా గా వ్రాయాలని తెలిపారు. ప్రతి 2 గంటలకు పోలింగ్ శాతం నమోదుపై సెక్టోరియల్ అధికారులు నివేదిక ఇవ్వాలని, పోలింగ్ ముగిసిన తదుపరి పురుషులు, మహిళా ఓటర్లు పై నివేదిక ఇవ్వాలని పిఓలను ఆదేశించారు.

రేపు ఉదయం 8 గంటలకు పోలింగ్ ప్రక్రియ ప్రారంభించాలని రాత్రికి పోలింగ్ కంపార్ట్మెంట్ ఏర్పాటు చేయాలని అన్నారు. ఉదయం 7గంటలకు ఏజంట్లు సమక్షంలో బ్యాలెట్ బాక్స్ పరిశీలించాలని, తదుపరి సీల్ వేసి పోలింగ్ ప్రారంభించాలని ఆమె స్పష్టం చేశారు. ఓటు హక్కు వినియోగం రహస్య పద్దతిలో జరుగుతుందని, బహిర్గతం చేయడం నిషేదమని తెలిపారు. పోలింగ్ కేంద్రాల్లోకి సెల్ ఫోన్లు, ఎలక్ట్రానిక్ పరికరాలు, మారణాయుధాలు, నీళ్ల బాటిల్స్ నిషేదమని తెలిపారు.ఈ సమావేశంలో సివిల్ సప్లై మేనేజర్ బి రాంపతి, కలెక్టరేట్ పరిపాలన అధికారి అల్లం రాజ్ కుమార్, కలెక్టరేట్ తాహసిల్దార్ శివకుమార్, ములుగు తహసిల్దార్ విజయభాస్కర్, అప్పని జయదేవ్, సెక్టోరల్ జోనల్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం

నవతెలంగాణ మహదేవపూర్

ఉడాన్ టీం ఆధ్వర్యంలో జరుగుతున్న కాళేశ్వరం ప్రీమియర్ లీగ్ క్రికెట్ టోర్నమెంట్ ఆదివారం ప్రారంభమైంది. ఇందులో ప్రథమ బహుమతిగా రూ.10116 మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి మాడుగుల పవన్‌శర్మ ప్రకటించారు. ఈ సందర్భంగా పవన్ శర్మ మాట్లాడుతూ క్రికెట్ క్రీడాకారులను అన్ని విధాలా ప్రోత్సహించేందుకు కృషి చేస్తానని తెలిపారు. కార్యక్రమంలో పార్టీ ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు రాజబాబు, యూత్ నాయకులు క్రీడాకారులు పాల్గొన్నారు.




## ఎమ్మెల్సీ ఎన్నికలకు ఏర్పాట్లు పూర్తి

నవతెలంగాణ-గోవిందరావుపేట

వరంగల్, ఖమ్మం, నల్గొండ పట్టభద్రుల ఎమ్మెల్సీకి సంబంధించి పోలింగ్ నిర్వాణకు అవసరమైన ఏర్పాటు చేసినట్లు ఎన్నికల అధికారి, తహసీల్దార్ సజన్‌కుమార్ తెలిపారు. ఆదివారం మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ స్టేషన్లో వద్ద సజన్ కుమార్ మీడియాతో మాట్లాడారు. మండల వ్యాప్తంగా 1256 మంది పట్టభద్రులు తమ ఓటు హక్కును సోమవారం వినియోగించుకోనున్నట్లు తెలిపారు. 14మంది పోలింగ్ సిబ్బంది పోలింగ్ నిర్వహణలో విధులు నిర్వర్తిస్తున్నారని పేర్కొన్నారు.

# పోలింగ్ నిర్వహణకు ఏర్పాట్లు పూర్తి

**భూపాలపల్లి అసెంబ్లీ పరిధిలో 16పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు**

**ఉదయం 8 నుండి సాయంత్రం 4గంటల వరకు పోలింగ్**

**జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి భవేష్ మిశ్రా**



నవతెలంగాణ-భూపాలపల్లి

ఖమ్మం-వరంగల్-నల్గొండ పట్టభద్రుల శాసనమండలి ఉప ఎన్నిక పోలింగ్ ప్రక్రియ నిర్వహణకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా తెలిపారు. ఆదివారం ఐడిఓసి కార్యాలయంలో ఏర్పాటు చేసిన శాసనమండలి పోలింగ్ మెటీరియల్ డిస్ట్రిబ్యూషన్ కేంద్రాన్ని పరిశీలించి సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డిస్ట్రిబ్యూషన్ కేంద్రంలో పోలింగ్ సిబ్బందికి పోలింగ్ సామాగ్రి పంపిణీ చేశామని, మెటీరియల్ పరిశీలించుకున్న తదుపరి సిబ్బంది పోలింగ్ కేంద్రాలకు తరలి వెళ్లినట్లు తెలిపారు. సోమవారం జరుగనున్న పట్టభద్రుల ఉప ఎన్నికలలో జిల్లాలో 8వేల మంది పురుషులు, 4535 మంది ఓటుహక్కు వినియోగించు కోనున్నారని ఆయన తెలిపారు. పోలింగ్ ప్రక్రియ నిర్వహణలో 19మంది పీఓలు,19 మంది ఏపీవోలు, 38 మంది ఓపిఓ లు, 19 మైక్రో అబ్జర్వర్స్, నలుగురు సెక్టార్ అధికారులు, నలుగురు రూట్ అధికారులు విధులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఐదు వాహనాల్లో పటిష్ఠ పోలీస్ భద్రత మధ్య పోలింగ్ మెటీరియల్ పోలింగ్ కేంద్రాలకు తరలించినట్లు తెలిపారు. నేడు ఉదయం 8 గంటలకు పోలింగ్ ప్రక్రియ ప్రారంభమై 4గంటలకు ముగియనున్నట్లు తెలిపారు. ఉదయం 7 గంటలకు ఏజంట్లు సమక్షంలో బ్యాలెట్ బాక్స్ పరిశీలించాలని, తదుపరి సీల్ వేసి పోలింగ్ ప్రారంభించాలని సూచించారు. ఓటు హక్కు వినియోగం రహస్య పద్దతిలో జరుగుతుందని, బహిర్గతం చేయడం నిషేధమని తెలిపారు. ఓటర్లు పిఓ ఇచ్చిన వాయిలెట్ కలర్ పెన్ తో మాత్రమే నంబర్లు వేయాలని ఆయన సూచించారు. బరిలో 52 మంది అభ్యర్థులు ఉన్నారని ఒకరికి ఇచ్చిన ప్రాధాన్యత ఓటు నంబర్ తిరిగి అదే నంబర్ మళ్లీ ఇంకొకరికి ఇవ్వకూడదని అలా ఇస్తే ఆ ఓటు చెల్లుబాటు కాదని తెలిపారు. భూపాలపల్లి నియోజకవర్గ వ్యాప్తంగా 7 మండలాలలో 16 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రతి పోలింగ్ కేంద్రంలో వెబ్ కాస్టింగ్, సిసి కెమెరాలు ద్వారా పోలింగ్ ప్రక్రియను పర్యవేక్షణ చేయనున్నట్లు ఆయన తెలిపారు. ప్రతి పోలింగ్ కేంద్రంలో వీల్ చైర్లు అందుబాటులో ఉంచామని అన్నారు. వృద్ధులు, దివ్యాంగులు, గర్భిణిలు క్యూలైన్లో వేచి యుండకుండా తక్షణమే ఓటు హక్కు వినియోగించుకునే విధంగా అవకాశం కల్పించాలని అన్నారు. పోలింగ్ ప్రక్రియ. ముగిసిన తదుపరి మెటీరియల్ ఐడిఓసి కార్యాలయంలో ఏర్పాటు చేసిన రిసెప్షన్ కేంద్రంలో చెక్ లిస్ట్ ప్రకారం అంద చేయాలని ఆయన పేర్కొన్నారు. ఫారం 16, పిఓ డైరీ పక్కాగా వ్రాయాలని తెలిపారు. ప్రతి 2 గంటలకు పోలింగ్ శాతం నమోదు పై సెక్టోరియల్ అధికారులు నివేదిక ఇవ్వాలని, పోలింగ్ ముగిసిన తదుపరి ఓటు హక్కు వినియోగించుకున్న పురుషులు, మహిళా ఓటర్లు సంఖ్యను తెలియచేయాలని ఆయన పిఓలను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, పోస్టల్ బ్యాలెట్ నోడల్ అధికారి నారాయణ రావు, డిఆర్డీఓ నరేష్, సిపిఓ శామ్యూల్, మత్స్య శాఖ అధికారి అవినాష్, ఆర్డిఓ మంగిలాల్, ఎన్నికల విభాగం పర్యవేక్షకులు అబ్బాస్ తదితరులు పాల్గొన్నారు.

# ఎక్సైజ్ అధికారుల విస్తృత తనిఖీలు

**రూ.1.20లక్షల గుడుంబా తయారీ, ముడిసరుకులు స్వాధీనం**

**కిరాణ వ్యాపారితో పాటు పలువురిపై కేసులు నమోదు**



నవతెలంగాణ-మల్హర్‌రావు

మండలంలోని పెద్దతూండ్ల, దుబ్బపేట గ్రామాల్లో అక్రమంగా గుడుంబా తయారీ, విక్రయాలు, ముడి సరుకుల అమ్మకాల జోరుగా సాగుతున్నాయనే సమాచారం మేరకు కాటారం ఎక్సైజ్ శాఖ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఆదివారం తెల్లవారుజామున ఎక్సైజ్ శాఖ అధికారులు విస్తతంగా వాహనాల తనిఖీలు చేపట్టారు. ఈ తనిఖీల్లో 16 లీటర్ల గుడుంబా ఓ ద్విచక్ర వాహనంపై తరలిస్తుండగా పట్టుకున్నట్లుగా తెలిపారు. ద్విచక్ర వాహనంపై రవాణా చేస్తూ పట్టుబడినవారిని, లోతుగా విచారించగా, వారిచ్చిన సమాచారం ప్రకారం నాటు సారా తయారీలో ఉపయోగించు ఈస్ట్ ప్యాకెట్లు, పంచదారను పెదతుండ్ల గ్రామంలో గల కిరాణ షాపులో అమ్మినట్లుగా తెలపగా, ఆ కిరాణ షాపులో విస్తతంగా తనిఖీలు నిర్వహించినట్లు పేర్కొన్నారు.ఈ తనిఖీల్లో 56ప్యాకెట్ల ఈస్ట్ , ఒక్కో ప్యాకెట్ 500గ్రాములతో మొత్తం 28కిలోలు కలదని, 17 బ్యాగుల చక్కెర, ఒక్కో బ్యాగు 50 కిలోలతో మొత్తం 850కిలోల చక్కెర మొత్తం రూ1.20లక్షల ముడిసరుకులు స్వాధీనం చేసుకొన్నట్లుగా తెలిపారు. గుడుంబా రవాణ చేసిన, అమ్మిన మరియు తయారీ కోసం వాడే ముడి సరుకును విక్రయించిన వ్యక్తులు అజ్మీరా సమ్మయ్య, అట్టెం రాజేందర్, కిరాణం ద్వారా సరఫరా దారుడు రెవెళ్లి సంతోష్ ముగ్గురిపై కేసు నమోదు చేసి వారి వద్ద నుండి రెండు సెల్ ఫోన్లు, ఒక ద్విచక్ర వాహనం స్వాధీనం చేసుకున్నట్లుగా తెలిపారు.ఈ దాడుల్లో కాటారం ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ టి.నరేందర్, సబ్ సబ్ ఇన్స్పెక్టర్ బి.కిష్టయ్య, హెడ్ కానిస్టేబుల్ రామ్ చందర్, కానిస్టేబుళ్లు వెంకట్ రాజు, కోటేశ్వర్ , రామకష్ణ పాల్గొన్నారు.

## 5 నుంచి భారీగా బదిలీలు !

**11లోగా అన్ని శాఖల్లో ప్రక్షాళన**

**తహసీల్దార్ నుంచి ఐఏఎస్ దాకా..**

**సిద్ధమవుతున్న బదిలీల చిట్టా**

**ఇంటెలిజెన్స్ నివేదికలే ప్రాథమికం**

**ఉద్యోగ సంఘాలతోనూ చర్చించిన సర్కారు**

నవతెలంగాణ-ములుగు

ఎన్నికలు పూర్తవ్వడంతో ఇప్పుడు పూర్తిస్థాయిలో పరిపాలనపై దష్టి సారించిన సీఎం రేవంత్‌రెడ్డి.. ప్రభుత్వ శాఖల్లో సుదీర్ఘకాలంగా ఒకేచోట పాతుకుపోయిన వారికి స్థానచలనం కలిగించనున్నారా? ఆ స్థానాల్లో సమర్థులైన అధికారులను నియమిస్తారా? ఇందుకోసం పాలనాయంత్రాంగంలో తహసీల్దార్ మొదలు సీనియర్ ఐఏఎస్ అధికారి దాకా అన్ని స్థాయిల్లో భారీ బదిలీలకు కసరత్తు జరుగుతోందా? ఈ ప్రశ్నలకు అత్యంత విశ్వసనీయవర్గాలు అవుననే చెబుతున్నాయి. జూన్ 4న లోక్‌సభ ఎన్నికల కౌంటింగ్ పూర్తవ్వగానే కోడ్ ముగుస్తుంది. జూన్ 5వ తేదీ నుంచి 11వ తేదీ వరకు ప్రభుత్వ యంత్రాంగంలో భారీ ప్రక్షాళన ఉంటుందని.. వరుసగా బదిలీల ఉత్తర్వులు వెలువడతాయని ఆ వర్గాలు పేర్కొంటున్నాయి.

**అవినీతిపై ఫోకస్..!**

రేవంత్ సర్కారు అధికారంలోకి రాగానే.. అవినీతి నిరోధక శాఖ(ఏసీబీ)ని బలోపేతం చేసింది. ఆ శాఖలో సమర్థులైన అధికారులతోపాటు.. కోర్టుల్లో కేసులు బలంగా నిలబడి, నిందితులకు శిక్షపడేలా పకడ్బందీ చార్జ్‌షీట్లు రూపొందించే సిబ్బంది, నిందితులు బెయిల్ పిటిషన్‌తో కోర్టులను ఆశ్రయిస్తే.. శక్తిమంతమైన కౌంటర్ వేసే సామర్థ్యమున్న సిబ్బందిని ఏసీబీకి తీసుకొచ్చింది. దాంతో.. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చింది మొదలు.. అవినీతి అధికారులపై దాడులు పెరిగాయి. ఆదాయానికి మించి ఆస్తులున్న అధికారుల అరెస్టులు కూడా పెరుగుతున్నాయి. ఈ క్రమంలో.. కొన్ని శాఖల్లో ఉన్నతాధికారులు మొదలు మధ్యస్థాయి అధికారులను బదిలీ చేయాలని రేవంత్ సర్కారు నిశ్చయించినట్లు తెలుస్తోంది.

**సుదీర్ఘకాలం ఒకేచోట ఉన్నవారు..**

గత ప్రభుత్వ హయాంలో పలుమార్లు బదిలీలు జరిగినా.. ఒకేచోట తిష్టవేసిన వారిపై సర్కారు ఇప్పుడు దష్టిసారించింది. కొత్త జిల్లాల విభజన సమయంలోనూ 'ఆర్డర్ టు సర్వ్' కింద సర్దుబాట్లు జరిగినా.. కొందరు ఒకేచోట ఉండిపోయారని గుర్తించింది. నిబంధనల ప్రకారం రెండేళ్లకు మించి ఒకేచోట పనిచేసేవారిని బదిలీ చేయాలి. ఈ క్రమంలో.. ఆర్థిక, రెవెన్యూ, పోలీసు, వైద్య ఆరోగ్యం, పురపాలక-పట్టణాభివద్ధి, వ్యవసాయం, విద్యుత్తు, పంచాయతీరాజ్, రోడ్లు-భవనాలు, రవాణా.. ఇలా అన్ని శాఖల్లో బదిలీలు చేపట్టేందుకు సర్కారు సిద్ధమైనట్లు తెలుస్తోంది. ఈ క్రమంలో ఒకరిద్దరు కీలక ఐఏఎస్ అధికారులను, పెద్ద సంఖ్యలో ఐపీఎసలను బదిలీ చేయనున్నట్లు సమాచారం. పోలీసు శాఖలో ఇన్‌స్పెక్టర్లు మొదలు ఎస్పీల దాకా.. రెవెన్యూ శాఖలో తహసీల్దార్ మొదలు.. ఆర్‌డీవో, డీఆర్‌వో, కలెక్టర్ వరకూ బదిలీలు ఉంటాయని స్పష్టమవుతోంది.

అటు.. పంచాయతీరాజ్ శాఖలో ఎక్స్‌టెన్షన్ అధికారులతో పాటు.. డివిజనల్ పంచాయతీ ఆఫీసర్లు, జిల్లా పంచాయతీ ఆఫీసర్లు(డీపీవో), జిల్లా పరిషత్ చీఫ్ ప్లానింగ్ ఆఫీసర్లకు స్థానచలనం తప్పదని తెలుస్తోంది. మరోవైపు.. స్టాంపులు-రిజిస్ట్రేషన్ల శాఖలో కొంత మంది సబ్-రిజిస్ట్రార్లు, జిల్లా రిజిస్ట్రార్లు, డీఐజీలను బదిలీ చేయనుంది. ఈ శాఖలో 2023 ఆగస్టులో భారీస్థాయిలో బదిలీ జరిగాయి. కొంత మంది సబ్-రిజిస్ట్రార్లు, కింది స్థాయిలో అధికారుల బదిలీలు జరగలేదు.వీరి వల్ల సబ్-రిజిస్ట్రార్ కార్యాలయాలకు చెడ్డపేరు వస్తోందన్న ఆరోపణలున్నాయి. ఇలాంటివారిపై ప్రభుత్వం దష్టి పెట్టిందని సమాచారం. వీటితో పాటు.. ఇంటెలిజెన్స్ నివేదికలు, ఉద్యోగ సంఘాల నేతలతో అంతర్గత చర్చలు జరిగిన సమయంలో సేకరించిన వివరాలను తాజా బదిలీల్లో పరిగణనలోకి తీసుకునే అవకాశాలున్నట్లు సచివాలయ వర్గాల చెబుతున్నాయి.

## సైన్స్ ఉపాధ్యాయులను సైన్స్ బోధనకే పరిమితం చేయాలి

**ఫిజికల్ సైన్స్ ఫోరం జిల్లా అధ్యక్షులు శిర్ప సతీష్ కుమార్**

నవతెలంగాణ-ములుగు



సైన్స్ ఉపాధ్యాయులను సైన్స్ బోధనకే పరిమితం చేయాలనీ ఫిజికల్ సైన్స్ ఫోరం జిల్లా అధ్యక్షులు శిర్ప సతీష్ కుమార్ తెలిపారు.రాష్ట్రవ్యాప్తంగా ఉన్నత పాఠశాలల్లో ప్రతి సబ్జెక్టుకు ఒక ఉపాధ్యాయుడు నియమించ బడా ్డడని, ఏ సబ్జెక్టుకు నియమించిన ఉపాధ్యాయుడు ఆ సబ్జెక్టు బోధించే విధంగా రాష్ట్ర విద్యాశాఖ అధికారులు చొరవ చూపాలనీ, సైన్స్ కోసం నియమించబడ్డ ఉపాధ్యా యులను సైన్స్ బోధనకే పరిమితం చేయాలాన్నారు. భౌతిక శాస్త్ర ఉపాధ్యాయ నియామక రాత పరీక్షల్లో గణితం అనే సబ్జెక్టు లేకుండా పరీక్షలు రాసి భౌతికశాస్త్ర ఉపాధ్యాయునిగా నియమించబడతారని తర్వాత ఇప్పుడు పాఠశాలల్లో గణితం బోధించమని అడిగితే సమంజసం కాదనీ ప్రతి సబ్జెక్టుకు ఒక ఉపాధ్యాయుడు ఉన్నప్పుడు భౌతికశాస్త్ర ఉపాధ్యాయుడు గణితం ఎందుకు బోధించాలన్నారు. భౌతిక శాస్త్ర ఉపాధ్యాయుడు 6 నుండి 10వ తరగతి విద్యార్థులకు భౌతికశాస్త్ర విభాగం బోధించడానికి సిద్ధంగా ఉన్నందున తెలంగాణ రాష్ట్ర విద్యాశాఖ అధికారులు 6 నుండి 10వ తరగతి వరకు సైన్స్ ను రెండు విభాగాలుగా చేసి భౌతిక, రసాయన శాస్త్రం, జీవశాస్త్ర ఉపాధ్యా యులకు బోధన సులభంగా జరిగేటట్టు చూడాలని, అలా జరిగి నప్పుడు విద్యార్థులు ఉన్నత స్థాయిలో సైన్స్ విద్యాభ్యాసానికి సుముఖంగా ఉంటారు. ప్రస్తుత విద్యా విధానంలో పోటీ పరీక్షలలో భౌతిక శాస్త్రం ఎంత కష్టతరంగా ఉంటుందో విద్యా శాఖ అధికారులకు తెలిసినప్పటికీ కేవలం కొంతమంది ఉపాధ్యాయుల ఒత్తిడితో భౌతిక శాస్త్ర ఉపాధ్యాయులపై గణిత శాస్త్ర బోధన గుద్దడం శుభసూచకం కాదనీ, పోటీ పరీక్షల్లో కష్టతరమైన భౌతిక శాస్త్రాన్ని విద్యా ర్థులకు సంపూర్ణంగా అవగాహన పరచడానికి విద్యాశాఖ అధికారులు 6 నుండి 10వ తరగతి వరకు ఫిజికల్ సైన్స్ మరియు బయోలాజికల్ సైన్స్ సబ్జెక్టులను ఏ సబ్జెక్టు టీచర్ తో ఆ సబ్జెక్టుని బోధించేలా ఉత్తర్వులు ఇవ్వాలని కోరారు.

## 'మీ సేవలో దరఖాస్తు విధానం రద్దు చేయాలి'

నవతెలంగాణ-మహదేవ్‌పూర్



సదనం క్యాంప్ సర్టిఫికెట్ కోసం వికలాంగులు, వివిధ రకాల సమస్యలతో బాధపడే వారు సదరం క్యాంప్ సర్టిఫికెట్ కోసం చాలా ఇబ్బందులు పడు తున్నారని జయ శంకర్ ఫౌండేషన్ చైర్మన్ ఆయిల్ మారుతి అన్నారు. సదరం క్యాంప్ సర్టిఫికెట్ లేకుంటే పింఛన్ రావడంలేదని, సర్టిఫికెట్ కోసం మీ సేవల చుట్టూ ఎన్నిసార్లు తిరిగినా లాభం లేకుండా పోతుందని,దీంతో దరఖా స్తుదారులు ఇబ్బందులు పడుతున్నారని ఆరోపించారు. అయితే వికలాంగులు మీసేవ చుట్టూ తిరిగి వేసారిపోతున్నారని, వారిని బాధను గుర్తించి ప్రభుత్వం మీ సేవలో దం ాఖాస్తు విధానాన్ని రద్దు చేసి డైరెక్ట్‌గా సదరం క్యాంపులు నిర్వహించాలని మారుతీ కోరారు.



## ఘనంగా నేషనల్ పైలెట్ 'డే' వేడుకలు

నవతెలంగాణ-ములుగు

నేషనల్ ఫైలెట్ డే వేడుకలను ఆదివారం జిల్లా కేంద్రంలో 108 సిబ్బంది ఘనంగా నిర్వహించారు. జిల్లా కార్యాలయం ఆవరణలో జరిగిన ఈ వేడుకలను 108 ప్రాజెక్టు ఆఫీసర్ పాటి శివకుమార్, ములుగు డిస్టిక్ హాస్పిటల్ డ్యూటీ డాక్టర్ వినయ్ ముఖ్యఅతిథిగా హాజరై కేక్ కట్ చేసి పైలెట్ వేడుకలను ప్రారంభించారు. అనంతరం కార్యక్రమానుద్దేశించి శివకుమార్ మాట్లాడుతూ ప్రజలు వివిధ రకాల ప్రమాదాలకు, విపత్తులకు గురైనప్పుడు ప్రజల ప్రాణాలను రక్షించడంలో 108 పైలెట్స్ ప్రాణదాతలు వివరిస్తున్న తీరు అభినందనీయమన్నారు. అత్యవసర సేవలను భాగంగా వారి కుటుంబాలలో అనేక కష్టనష్టాలు ఉన్నప్పటికీ ప్రతి ధర్మం కోసం ప్రజాసేవకు పాటుపడుతున్నారు అంటూ 108 పైలెట్స్ సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో ములుగు జిల్లా మేనేజర్ జీ.చంద్ర శేఖర్ రెడ్డి మాట్లాడుతూ ఉత్తమ పైలెట్స్ కు ప్రశంసా పత్రాల అందజేశారు. ములుగు జిల్లాలో పరిధిలో 108, 102 వాహనాలకు పైలట్లుగా వ్యవహరిస్తున్న సాయిరెడ్డి, మార్కండేయ, అనిల్, కష్ణ, సారంగం, శంకర్, గోవర్ధన్, రాజేందర్‌లకు నేషనల్ పైలట్ డే సందర్భంగా ఏంఆర్ఐ సంస్థ వారి సేవలను గుర్తించి జిల్లా ఉత్తమ పైలట్సుగా ప్రశంసాపత్రాలను అందజేశారు. ఈ ప్రశంసాపత్రాలను 108 జిల్లా మేనేజర్ గోలి చంద్రశేఖర్ వారికి అందజేశారు. ఈ కార్యక్రమంలో 108 సిబ్బంది, ఉద్యోగులు పాల్గొన్నారు.



## లారీ అసోసియేషన్ అధ్యక్షుడిగా చంద్రయ్య

నవతెలంగాణ -కోల్‌బెల్ట్

ది కాకతీయఖని లారీ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ భూపాలపల్లి అధ్యక్షునిగా మేకల చంద్రయ్య ఎన్నికయ్యారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో ఆదివారం ది కాకతీయ ఖని లారీ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఎన్నికలు జరిగాయి. ఏడాదికోసారి జరిగే ఎన్నికలలో ఈ సారి 392 ఓట్లకు గాను 374ఓట్లు పోలయ్యాయి. ప్రధాన కార్యదర్శిగా ఎండీ అన్వర్‌పాషా, ఉపాధ్యక్షుడిగా కౌటమ్ సురేందర్, కోశాధికారిగా తక్కెళ్లపల్లి తిరుపతిరావు, సహాయ కార్యదర్శిగా రమేష్ ఎన్నికయ్యారు.



## అధైర్య పడొద్దు..అండగా ఉంటాం

**జెడ్పీ చైర్మన్ పుట్ట మధూకర్**

నవతెలంగాణ-మల్హర్‌రావు

బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు అధైర్య పడొద్దని,పార్టీ అండగా ఉంటుందని మంథని మాజీ ఎమ్మెల్యే, పెద్దపల్లి జెడ్పి చైర్మన్ పుట్ట మదుకర్ అన్నారు.ఆదివారం మహముత్తారం మండల కేంద్రంలో బాణోత్ జగన్‌నాయక్ ఇటీవల మరణించగా బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. అనంతరం యమాన్‌పల్లి గ్రామ తాజా మాజీ సర్పంచ్ రత్నం జక్కయ్య ఇటీవల రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడగా ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.



## కోటగుళ్లలో ప్రత్యేక పూజలు

**గోశాల నిర్వహణ వేతనం అందజేత**

నవతెలంగాణ-గణపురం

కాకతీయుల కళాక్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్లలో ఆదివారం పరకాలకు చెందిన భూపాలపల్లి జిల్లా ప్రధాన ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కోడూరు నవీన్‌కుమార్ సుమతి దంపతులు స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా గణపేశ్వరునికి, నందీశ్వరునికి పట్టు వస్త్రాలు పూలమాలను సమర్పించారు. అదేవిధంగా గోశాల నిర్వహణలో భాగంగా పనివారికి రూ.12వేతనాన్ని అందజేశారు. అనంతరం అర్చకులు నరేష్ డాక్టర్ దంపతులను శాలువాలు పూలమాలలతో ఘనంగా సన్మానించి తీర్థ ప్రసాదాలను అందజేశారు.

## చెట్టుకు ఢీకొట్టిన లారీ

**తప్పిన ప్రమాదం**

నవతెలంగాణ-గణపురం

మండలంలోని కర్కపల్లి గ్రామం పరకాల-భూపాలపల్లి జాతీయ రహదారిపై అతి వేగంగా దూసుకొచ్చిన లారీ రెండు చెట్లకు ఢీ కొట్టింది. దీంతో పెను ప్రమాదం తప్పింది. ప్రత్యక్ష సాక్షుల కథనం ప్రకారం వివరాలిలా ఉన్నాయి. ఆదివారం తెల్లవారుజామున భూపాలపల్లి నుండి పరకాల వైపు వెళ్తున్న లారీ అతి వేగంగా వచ్చి రెండు చెట్లను ఢీ కొట్టింది. దీంతో గ్రామస్తులు ఆ శబ్దానికి బయటికి వచ్చి చూడగా స్వల్ప గాయాలతో లారీ డ్రైవర్ బయటపడ్డాడు దీంతో గ్రామస్తులు ఊపిరి పీల్చుకున్నారు.